ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH
Phone Editorial—72127 Office—Three Lines—72126
Reg. H. 309
Largest Circulated Telugu Daily Published From The Capital
ఉదయం *

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1967 ఏప్రిల్ 1 నుంచి
బ్యాజువల్ 249 సెం.మీ వరకు సెం.మీ 1! 2-00
కాంట్రాక్టు 250 సెం.మీ 12 కాలంకు .. 2-00
సంపెనీ టెండర్లు, కోర్టునోటీసులు, .. 4-00
రంపనీ అధ్యక్షోపన్యాసాలు (పరీక్షార్థీ ఆదనం)
వివరాలకు: అడ్వర్టైజ్‌మెంట్ మేనేజర్
ఆంధ్రభూమి సికింద్రాబాద్ (ఆంధ్ర.)

ఆంధ్రభూమి
ఎడిటర్ : గోరాశాస్త్రి

స్త్రీల నైలాన్ స్ట్రెచ్ పాంట్లు
అందమైన రంగులలో
ఇప్పుడే వచ్చాయి
తేజూ మల్స్
(బటల దుకాణం)
గాంధీ విగ్రహంవద్ద ఎమ్. జి రోడ్,
సికిందరాబాద్
(SABA)

సంపుటి : 10 సంచిక 155 * సికిందరాబాద్ 9—3—1970 సోమవారం * 6 పేజీలు : 12 పైసలు

16 వ తేదీలోగా పదవీవిరమణకు అజయ్‌ముఖర్జీకి ఆదేశం

మార్క్సిస్టుపార్టీపై ఆరోపణలతో బంగ్లా కాంగ్రెస్ తీర్మానం

కేంద్రం పరిశీలన

నిర్ణయానికి తిరుగులేదని పార్టీ కార్యదర్శి ధారా సుషీకరణ

కలకత్తా, మార్చి 8 (పి.టి.ఐ, యు. ఎన్. ఐ)

ముఖ్యమంత్రి శ్రీ అజయ్ ముఖర్జీ ఈ నెల 16 వ తేదీ లోగా తన పదవికి రాజీనామా ఇవ్వాలని బంగ్లా కాంగ్రెస్ కార్యవర్గం నేడు ఆదేశించినది

తమ పార్టీకి చెందిన మంత్రులు రాజీనామాను కూడా ఆమోదించాలని బంగ్లా కాంగ్రెస్ కార్యవర్గం నేడు ఆయనను కోరినది. శ్రీ అజయ్ ముఖర్జీ బంగ్లా కాంగ్రెస్ అధ్యక్షులు కూడా.

బెంగాల్‌లో అధికారంలో ఉన్న ఐక్య సంఘటనలో భాగస్వాములైన పార్టీలలో సంఖ్యాబలం విషయంలో మార్క్సిస్టు పార్టీది అగ్రస్థానంకాగా బంగ్లా కాంగ్రెస్‌ది ద్వితీయ స్థానం.

పార్టీ పక్ష నాయకుడు శ్రీ సుశీల్ ధారా నేడు ఈ తీర్మానం ప్రకటనను పత్రికలకు విడుదలచేస్తూ ఐక్య సంఘటనలోనుండి తమ పార్టీ విడిపోతున్నదని చెప్పారు ఇదితుది నిర్ణయమని ఏ పరిస్థితులలోనూ ఈ నిర్ణయాన్ని మార్చేందుకే అవకాశం లేదని ఆయన అన్నారు.

బంగ్లా కాంగ్రెస్ పక్ష ప్రభుత్వాన్నయ పక్షం ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందా? అని ఒక విలేకరి ప్రశ్నించగా, ఐక్య సంఘటనలో మార్క్సిస్టు పార్టితో కలసి పనిచేయలేము కాబట్టి మేము ఒంటరిగానే బయటికి వెడుతున్నాము. ఈ పరిస్థితులలో మేము ఎవరితో కలసి ప్రత్యామ్నాయ ప్రభుత్వం ఏర్పాటు చేస్తాము." అని సుశీల్ ధారా అన్నారు

అయితే ఐక్యసంఘటనను ఇప్పుడే వీడిపోగూడదని ఈ సంఘటనలో భాగస్వాములైన జాతీయవాదులు, మితవాద కమ్యూనిస్టు, ఫార్వర్డ్‌బ్లాకు, ప్రజాసోషలిస్టుపార్టి, సోషలిస్టు యూనిటీ సెంటర్ల నాయకులను నేడు బంగ్లాకాంగ్రెస్ నాయకులను, ముఖ్యమంత్రి అజయ్‌ముఖర్జీని అభ్యర్థించారని శ్రీ సుశీల్ ధారా చెప్పారు

బంగ్లాకాంగ్రెస్ కార్యవర్గం, బంగ్లా కాంగ్రెస్ శాసన పక్షులు రెండురోజులుగా సమావేశం జరిపి ఈవిషయంలో ఆమోదించిన తీర్మానాన్ని శ్రీ సుశీల్ ధారా పత్రికల వారికి అందజేశారు ఈ తీర్మానంలో ఇలా అన్నారు

మార్క్సిస్టుపార్టి భాగస్వామిగా ఉన్న ఐక్యసంఘటన బెంగాల్ ప్రజలకు ఆశించిన విధంగా సేవచేయలేక పోయినది. మధ్యంతర ఎన్నికల సందర్భంలో వోటర్లకు వాగ్దానం చేసిన 32 అంశాల కార్యక్రమాన్ని ఆశించిన విధంగా అమలుచేయలేకపోవడానికి మార్క్సిస్టుపార్టి వారి దౌర్జన్య ధోరణి, మందుడుకు, ఫాసిస్టు చర్యలే కారణం.

మార్క్సిస్టుపార్టి తాను భాగస్వామిగా ఉన్న ఐక్యసంఘటనను విచ్ఛిన్నం చేయడానికే కృత నిశ్చయంతో ఉన్నదని దీనికోసం సంఘటనలో అంతర్భాగంగానూ, బయటనుండియూ తాను చేయగలిగినదంతా చేస్తున్నదని బంగ్లా కాంగ్రెస్ దృఢంగా విశ్వసిస్తున్నది.

"ఐక్యసంఘటన ప్రభుత్వం వివిధ రంగాలలో కొన్ని మన కార్యాలను సాధించినప్పటికీ రాష్ట్రంలో నిరుద్యోగుల సంఖ్య ఇంకా పెరుగుతూనే ఉన్నది. ఐక్యసంఘటన ప్రభుత్వ హయాములో రాష్ట్రంలో పెక్కుచోట్ల అశాంతి, అరాచకం అల్లరులు నిత్యకృత్యంగా ప్రబలినవి. ప్రభుత్వ యంత్రాంగం ఈ పాశవిక రౌడీ చర్యలను నిస్సహాయంగా మౌనంగా చూస్తూ సాక్షి మాత్రంగానే ఉండిపోయినది చివరకు రాష్ట్రంలో అత్యున్నత అధికారస్థానంలో ఉన్న ముఖ్యమంత్రి ప్రసంగించిన సభలుకూడా ప్రశాంతంగా సాగలేకపోయినవి."

"హత్యలు పెరిగిపోయినవి. మార్క్సిస్టుపార్టికి చెందిన కార్యకర్తలు పెక్కుమంది మహిళలను మానభంగం చేసారు. దోపిడీలు, గృహదహనాలు, రౌడీచర్యలు నిత్యకార్యక్రమం అయిపోయినది. కలకత్తాలో రాష్ట్రంలో పెక్కుచోట్ల ప్రబలిన బీభత్సకాండ కలిగించడంలో మార్క్సిస్టు పార్టి కృతకృత్యురాలయినది.

ఈ అరాచకాన్ని, అశాంతిని, పార్టీల మధ్య పోట్లాటలను నివారించడానికి చర్యలు సూచిస్తూ ఐక్యసంఘటన ఆమోదించిన తీర్మానాలన్నీ నిష్ఫలమైనవి. ఈ పరిస్థితులలో బంగ్లా కాంగ్రెస్ పై నిర్ణయం తీసుకొనవలసి వచ్చినది. ప్రజాస్వామ్య విరుద్ధ, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబించే పార్టీతో ఈ సంఘటనలో కలసిపని చేయడంవల్ల సాధించేదేమీ లేదని బంగ్లా కాంగ్రెస్‌కు గట్టి నమ్మకం కుదిరినది.

ముఖర్జీ ప్రకటన

మార్క్సిస్టు పార్టితో కలసి పని చేయటం అసాధ్యమైనందున ముఖ్యమంత్రి పదవికి రాజీనామా ఇస్తానని శ్రీ అజయ్ ముఖర్జీ అన్నారు.

"ముఖ్యమంత్రిగా తన ప్రభుత్వం పనిని పూర్తి చేయాలనుకున్నందువల్ల" ఇందుకు వారం రోజులు సమయం కావాలన్నట్లు ఆయన తెలిపారు.

అయితే గవర్నరుకు రాజీనామా పత్రం ఏ రోజున సమర్పించేది తానింకా నిర్ణయించుకోలేదని ఆయన అన్నారు.

ఘర్షణలు ప్రారంభం

బంగ్లా కాంగ్రెస్ నిర్ణయంపట్ల నిరసనగా మార్క్సిస్టుపార్టి ఆదివారం నేడు కలకత్తాలో ఈరోజు జరిపిన సందర్భంలో పలుచోట్ల తీవ్రమైనఘర్షణలు జరిగాయి. ఆ ఘర్షణలలో చేతి బాంబులు విరివిగా ఉపయోగించారు.

పలుచోట టాక్సీలపై దాడులు జరిగాయి. టాక్సీల డ్రైవర్లు రేపు సమ్మె ప్రకటించారు.

వేడే సింథటిక్ డ్రగ్స్ సిబ్బంది నిరవధిక సమ్మె

హైదరాబాదు, మార్చి 8 (పి.టి.ఐ)

సింథటిక్ డ్రగ్స్ ప్రాజెక్టులో నెలటి నుండి ప్రారంభం కావలసి ఉన్నసమ్మె జరగకుండా తప్పించేందుకు చేసిన చివరి ప్రయత్నాలు విఫలమయ్యాయని సింథటిక్ డ్రగ్స్ ప్రాజెక్టు ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు శ్రీ జ. వెంకటస్వామి అన్నారు.

అందువల్ల రేపటి నుండి "నిరవధిక సమ్మె" ప్రారంభమవుతుందని ఆయన అన్నారు

క్లాసుల బహిష్కరణకు హైస్కూలు విద్యార్థుల నిర్ణయం

హైదరాబాద్, మార్చి 8

తెలంగాణా ఉన్నత పాఠశాలల విద్యార్థి కార్యాచరణ సమితి సమావేశం నేడు జరిగింది

తెలంగాణా రాష్ట్రం విద్యాసంస్థలు వరకు ఈ నెల 9వ తేదీనుండి. విద్యార్థులందరూ తరగతులకు బహిష్కరించాలని తీర్మానించారు.

తెలంగాణా ప్రజల కోర్కెలను కేంద్రం మన్నించనిపక్షంలో విపరీత పరిణామాలుఎదురవుతాయని హెచ్చరించారు శ్రీ జలీల్ పాషా, శ్రీ ఎ. బాలన్నా రెడ్డి, శ్రీ జి. వర్మింగరావు, శ్రీ ఎ. విజయకుమార్, శ్రీ నుఫాన్ చంద్ జోస్ తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

కేంద్రఉద్యోగులకు త్వరలో మూడవ పే కమిషన్

న్యూఢిల్లీ, మార్చి 8 (యు.ఎన్.ఐ)

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు గాను మూడవ పే కమిషన్‌ను త్వరలో నియమించడం సంభవం.

పే కమిషన్‌కు గాను 1970-71 కేంద్ర బడ్జెట్‌లో ఒక టిన్నర లక్షలూ, తర్వాతి సంవత్సరంలో 10 లక్షలు కేటాయించారు

రిటైరైన సుప్రీం కోర్టు న్యాయమూర్తి గాని హైకోర్టు న్యాయమూర్తి గాని ఈ కమిషన్‌కు అధ్యక్షులుగా నియమిస్తారు.

సమ్మె చేయడానికే ఎన్. జి. ఓ.ల కృతనిశ్చయం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 8

క్రమశిక్షణచర్య గైకొంటామని ప్రభుత్వం హెచ్చరిస్తున్నప్పటికీ, రెండు వేల లక్షలమంది ఎన్ జి.వోలు ముందు అనుకున్న ప్రకారం పదవ తేదీన సమ్మెచేయడం తధ్యమని సంయుక్త కార్యాచరణసమితి కన్వీనర్ శ్రీ ఏ. శ్రీరాములు నేడు ఇక్కడ పత్రికా విలేకరులకు చెప్పారు.

ఉద్యోగులు తమ కోర్కెలకోసం వైస్తున్నప్పుడు సమ్మెకు దిగకుండా ఉండాలన్న దృఢనిశ్చయంతో ఉన్నారనీ బెదరింపులు వారిని లొంగదీయజాలవని శ్రీ శ్రీరాములు అన్నారు

పదవతేదీన ఒకరోజు సమ్మె జరపాలన్న నిర్ణయానికి దారితీసిన పరిస్థితులను ఆయన వివరించారు. "ఒకసారి చేతిలో పెంచిన ఎనిమిది నెలలలోనే తిరిగి పటుపంటికోర్కె పాడవనైనా సమ్మెచేయడం అక్రమం అనుచితం" అని ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి బడ్జెటులో ప్రసంగిస్తూ చేసిన వ్యాఖ్యను శ్రీ ఏ. శ్రీరాములు ఖండించారు. చేతనాల హెచ్చింపుకోసం సమ్మెచేయడం లేదనీ, చేతనాల సవరణలో దారుణం చిన అనుకతవకలను లోపాలను ప్రభుత్వం పరిశీలించేటట్లు చేయడానికి లాంఛనంగా ఒకరోజు సమ్మె సంకల్పించామని ఆయన వివరించారు.

"చేతనాల సవరణచేసిన తీరు ఈ బూటకానికి నిరసనగా నిరుడు జూన్ జూలై నెలలలోనే సమ్మె చేయవలసియుండెను," కాని ఆనాడు ఎంతో బాధ్యతతో ఆలోచించడంవల ఆపని చేయలేదని, అప్పటికే ఒక పెద్ద ప్రతిష్ఠంభనతో సతమతమౌతున్న రాష్ట్ర ప్రభుత్వానికి మరింత ఇబ్బంది కలిగించడం ఇష్టంలేక ఆనాడు సమ్మెచేయలేదని శ్రీ శ్రీరాములు అన్నారు.

జూన్ 16వ తేదీన ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డిని కలిసి తాను ఆనాడు ఈవిషయం స్పష్టంచేసానని, వైచేజీ పద్ధతిపై నిర్ణయించిన సూత్రాన్ని పరిశీలించి ఈ విషయంలో మరింత సౌదార్యం చూపాలనీ, ఇంటి అద్దెఅల మొదలు పథకంలో కొన్ని మార్పులు చేయాలనీ కొన్ని తరగతుల సిబ్బంది వేతనాలను సవరించాలని ముఖ్యమంత్రిని ఆనాడే కోరినట్లు ప్రభుత్వం ఈ విషయం శ్రద్ధగా పరిశీలిస్తుందని ఆనాడు హామీనిచ్చారనీ కాని ప్రభుత్వం దీనికి ఎటి చర్య గైకొనలేదని శ్రీ ఏ. శ్రీరాములు అన్నారు

తెలంగాణాకు చెందిన కొన్నియూనియన్లు ఈ సమ్మెలో చేరగూడదని నిర్ణయించుకోవడం దురదృష్టకరమనీ ఏదైనా చివరి క్షణంలోనయినా వారు తమ నిర్ణయాన్ని మార్చుకుంటారని తాను ఆశిస్తున్నానని. ఈ కోర్కెలను ప్రభుత్వం అంగీకరించేదీ కాలంపర్యీను ఉద్యోగులకే అంధ్ర ఉద్యోగులకంటె అధికలాభం కలుగుతుందనే విషయం గుర్తించాలనీ శ్రీ శ్రీరాములు అన్నారు.

తెలంగాణా అధ్యాపకుల సమర్థన

ఎన్.జి. వోల సమ్మెను సమర్థిస్తూ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ జి. రామచంద్రారెడ్డి తెలంగాణా ఎయిడెడ్ అండ్ ప్రైవేట్ స్కూల్ టీచర్స్ గిల్డ్ అధ్యక్షుడు శ్రీ కె. వి. అయ్యంగార్ ఒక సంయుక్త ప్రకటన జారీచేసారు.

న్యాయమైన కోరికల సాధన కోసం సమ్మె చేయదలచిన ఉద్యోగులపై చర్యగైకొంటామని ప్రభుత్వం బెదరించడం శోచనీయమని ఈ సంయుక్త ప్రకటనలో హెచ్చరించారు. ఇతర మార్గాలన్నీ నిరుపయోగమైన తరువాతనే ఉద్యోగులు ప్రత్యక్ష కార్యాచరణకు పూనుకున్నారనీ తాము తలుచుకున్న రోజున పనిచేయకుండా ఉండే హక్కు ఉద్యోగులకు కలదనీ ఈ నాయకులు అన్నారు

సమ్మెకు వ్యతిరేకత

పదవ తేదీన జరిగే సమ్మెతో తమకు నిమిత్తం లేదని తాము ఈ సమ్మెలో పాల్గొనడంలేదని ఆంధ్రప్రదేశ్ కాంట్రాక్టు లేబరుయూనియన్ నాల్గవ తరగతి సిబ్బంది కేంద్ర సంఘం, ఆంధ్రప్రదేశ్ కాంట్రాక్టు లేబరుయూనియన్ పైపుల సంఘం, ఫ్రాన్ అసిస్టంట్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ పబ్లిక్ అండ్ లాండ్ రికార్డ్సు ఎన్ జి ఓల సంఘం రాయలసీమ ప్రకటించినవి.

మార్చి 29 న ఎ.పి.సి.సి కొత్త అధ్యక్షుని ఎన్నిక

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 8

ఈ మధ్య కివంగతులైన టి.వి. సుబ్బయ్య గారి స్థానానికి కొత్త అధ్యక్షుని ఎన్నుకొనే నిమిత్తం ఈ నెల 29వ తేదీ ఉదయం 11 గంటలకు గాంధీభవన్‌లో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సమావేశమవుతుంది.

అదేరోజు సాయంత్రం నాలుగు గంటలకు జిల్లా కాంగ్రెస్ కమిటీల అధ్యక్షులు, కార్యదర్శులు, జిల్లా పరిషత్తు చైర్మన్‌ల సమావేశం జరుగుతుంది

జూన్ నెల ఖరీగా 10 లక్షల సభ్యత్వాన్ని చేర్చించడానికి పి. సి. సి. సభ్యత్వ ఉద్యమాన్ని త్వరలో ప్రారంభించనున్నట్లు ఈ కొత్త సభ్యులు ఈ సంవత్సరం జరిగే సంస్థాగత ఎన్నికలలో పాల్గొంటారు

ఎస్. ఎస్. మిశ్రా అస్వస్థత

న్యూఢిల్లీ, మార్చి 8 (యు.ఎన్.ఐ)

పార్లమెంటులోని ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకుడు శ్రీ ఎస్.ఎస్. మిశ్రా నేడు అస్వస్థులైనారు. ఆయనను వెల్లింగ్టన్ నర్సింగ్ హోమ్‌లో చేర్చారు.

ప్రధాని ఇందిరతో ముఖ్యమంత్రి చర్చలు

న్యూఢిల్లీ, మార్చి 8 (పిటిఐ)

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేటిరాత్రి ఇక్కడ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీతో సమావేశమైనారు.

ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం కోరుతూ ఈ వారం ఆందోళన పునః ప్రారంభంకానున్న దృష్ట్యా రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితి గురించి ఆయన ప్రధానికి వివరించినట్లు తెలిసింది.

కొన్ని "పరిణామాలనూ సమస్యలను" గురించి, రాజ్యసభకు అభ్యర్థుల ఎంపిక విషయం గురించికూడా ఆయన ప్రధానితో చర్చించినట్లు తెలిసింది.

నేడు ఉదయం హైదరాబాద్‌కు తిరిగివెళ్ళేముందు ఆయన అధికారపక్ష కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ బి. రామకృష్ణారావుతో కలుసుకోవచ్చునని భావిస్తున్నారు.

తెలంగాణాలో ప్రజాభిప్రాయ సేకరణకు, లేదా ప్రత్యేక తెలంగాణాపై చర్చిస్తే నేటిలోగా నిర్ణయం గైకొనని పక్షంలో పార్లమెంటులో ప్రతిపక్ష స్థానాలలో కూర్చుంటామని ఏడుగురు తెలంగాణా పార్లమెంటు సభ్యులు చేసిన హెచ్చరికను గురించి కూడా ఆయన ప్రధానితో చర్చించినట్లు తెలిసింది.

అధికారపక్ష కాంగ్రెస్ వర్గాలు గాని, శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు ఈ హెచ్చరిక వల్ల ఆందోళన చెందుతున్నట్లు కన్పించటంలేదు నడిమధ్యా ప్రత్యేక రాష్ట్రంకోసం ఒత్తిడి తెచ్చే ఎత్తుగడలలో ఒకటని వారు భావిస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సభ్యులు ఎన్నికలలో అధికారపక్ష కాంగ్రెస్ నాలుగుసీట్లలో తేలికగా గెలుపొందుతుందని భావిస్తున్నారు. ఈ నాల్గింటిలో రెండు సీట్లకు శ్రీయుతులు డి. సంజీవయ్య, వై. ఆదినారాయణరెడ్డి పోటీ చేస్తారని భావిస్తున్నారు.

అకస్మిక ప్రయాణం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 8

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు ఆకస్మాత్తుగా ఢిల్లీ వెళ్ళారు. రేపు ఉదయం ఆయన తిరిగి వస్తారు.

నేడు ముఖ్యమంత్రి ఢిల్లీలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, కాంగ్రెస్ అధ్యక్షులు (మిగతా పేజీలలో)

రాజు, లక్ష్మణ్, చెన్నారెడ్డి, నూకల ప్రభృతులపై క్రమశిక్షణ చర్య

ఎ.ఐ.సి.సి.కి సిఫార్సుచేస్తూ అధికార పి.సి.సి. తీర్మానం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 8

భూములు లేని బీదలకు ప్రభుత్వ బంజరు భూముల పంపకాన్ని త్వరితగతిన పూర్తి చేయడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన గ్రామ కమిటీలు తాలూకా సమీక్షా కమిటీలు సంతృప్తికరంగా పని చేయడం లేదని అందువల వానిని రద్దుచేసి బంజరు భూముల పంపకాన్ని వెంటనే పూర్తి చేయడానికి ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం నేడు కోరింది.

పౌర సాయంత్రం గాంధీభవన్‌లో జరిగిన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశానికి తాత్కాలిక అధ్యక్షులు శ్రీ సి. ఆదినారాయణరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి హాజరయిన వారిలో ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి కలరు

బంజరు భూముల పంపకానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీలు లోపభూయిష్టంగా ఈ నాటి వరకు వీనిలో అవినీతి ప్రబలినదని శాసన సభలో పత్రికలలో ఇతిరత్రా వచ్చిన విమర్శలను పరిశీలనలోనికి తీసుకొన్నట్లు కార్యవర్గం ఈ అంశంపై ఆమోదించిన తీర్మానంలో పేర్కొన్నది.

బంజరు భూముల పంపకంలో జాప్యం జరుగకుండా చేయడానికి అర్హత పక్షపాతాన్ని అవినీతిని విధానాలను నిరోధించడానికి ప్రభుత్వం ప్రత్యేక కమిటీలను ఏర్పాటుచేయాలని ఈ కార్యవర్గం కోరింది.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం సమావేశమవుతున్న ప్రస్తుత పరిస్థితులలో రాజకీయ పక్షాన్ని చర్చిస్తే తీసుకొన్న అనంతరం ప్రస్తుతం ప్రతిపక్ష స్థానాలలో కూర్చుంటున్న కాంగ్రెస్ పార్టీ సభ్యులపై తగు క్రమశిక్షణ చర్యలను తీసుకొనడానికి కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీతో సంప్రతించడానికి పార్టీ నాయకునికి అధికారమిచ్చింది

కాంగ్రెస్ ప్రాథమిక సభ్యత్వం నుండి ఈ రెండు పక్షాలకు చెందిన పలువురు సభ్యులను తొలగించడానికి ఎ.ఐ.సి.సి కి సిఫార్సు చేయడానికి కార్యవర్గం తీర్మానించింది.

శ్రీయుతులు ఎన్. పి. చంద్రశేఖరరాయనాయుడు ఎం. పి. రామ్ భూపాల్ రెడ్డి ఎం ఎల్. ఎ జె. రామేశ్వరరావు ఎం. పి. ఇ. సి. కొండయ్య, ఆర్. దశరథరామిరెడ్డి ఎం. పి. ఎం. వి. ఎస్. సుబ్బరాజు, సి. వి. జి రాజు, వి. ఇ. రాజు, ఎస్. రామచంద్రారెడ్డి, కొండాలక్ష్మణ్. జి. రాజారామ్ (ఎం. ఎల్. ఎ. లు) డాక్టర్ ఎం. చెన్నారెడ్డి.

ఆరుగురు జిల్లా కాంగ్రెస్ కమిటీల అధ్యక్షులను కాంగ్రెస్ ప్రాథమిక సభ్యత్వం నుండి తొలగించుటకు కార్యవర్గం నిర్ణయించిన శ్రీయుతులు ఎం. రామలింగారెడ్డి (నెల్లూరు) ఎ. చిదంబరరెడ్డి (అనంతపూర్) పరిమళ్ నిలంయ్య (మెదక్) కె. వెంకటరామిరెడ్డి (మహబూబ్‌నగర్) నెల్లూరు పి. పి. సభ్యులను కొత్త అధ్యక్షుని ఎన్నుకొనమని, అనంతపురం, కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీలకు ఎన్నికలను జరిపించమని ప్రదేశ్ రిటర్నింగ్ ఆఫీసర్‌ను కార్యవర్గం కోరింది

పార్టీ వ్యతిరేక కార్యకలాపాలను జరుపుతున్న పి. పి. సి సభ్యులనందరిని తొలగించ వలసినదిగా కార్యవర్గం మరొక తీర్మానంలో కోరింది. అధ్యక్షునితో సంప్రతించి బాధితులను ఖరారు చేయటకు ఏర్పాటును చేయవలసినదిగా ప్రదేశ్ రిటర్నింగ్ ఆఫీసర్‌ను కోరింది. మెదక్, హైదరాబాద్ నగరం, మిర్యాలగూడ అడ్‌హాక్ కాంగ్రెస్ కమిటీలను ఏర్పాటు చేయవలసినదిగా అధ్యక్షునికి ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం అధికారాన్ని ఇచ్చింది.

గోల్డెన్ టుబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్
బాంబే-56
సిగరెట్ల ప్రస్తుతం ధరల ప్రకటిస్తున్నారు

		రు.పై.
పనామా	20 సిగరెట్లు	1-15
ఎక్స్ప్రెయర్ (ఫిల్టర్‌టిప్)	10 సిగరెట్లు	0-58
తాజ్ (బ్రాన్)	10 సిగరెట్లు	0-55
గేలార్డ్ (ఫిల్టర్‌టిప్)	10 సిగరెట్లు	0-50
గోల్డెన్స్ గోల్డ్‌ఫ్లాక్	10 సిగరెట్లు	0-43
తాజ్‌మహల్	10 సిగరెట్లు	0-33
డైమండ్ ఇండియన్ గోల్డ్‌ఫ్లాక్	10 సిగరెట్లు	0-30

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్
వారు
తమ బ్రాంచీని
(నిజామాబాద్ జిల్లా)
మద్‌నూర్ లో
నేడు ప్రారంభిస్తున్నారని తెల్పుటకు సంతోషిస్తున్నారు
ఈ బ్రాంచీల అన్ని విధములైన బ్యాంకింగ్ వ్యాపారాలు నిర్వహిస్తారు
ఈ బ్రాంచీని సందర్శించండి
పి. సీతాపతిరావు
జనరల్ మేనేజర్

బడ్జెట్ ప్రభావంగా దేశం అంతటా ధరల పెరుగుదల

న్యూఢిల్లీ మార్చి 8 (యు.ఎన్.ఐ)

కేంద్రకొత్త బడ్జెట్ లో లెవీ విధింపు మూలంగా ధరలు అపరిమితంగా పెరిగి పోయాయని యు.యిన్ ఐ వార్తాసంస్థ ప్రతినిధులు వివిధ రాష్ట్ర రాజధానులలో జరిపిన సర్వేవల్ల తెలియవచ్చింది.

అయితే కొన్ని ప్రదేశాలలో అధిక శుల్కములకు లోనుకాని వస్తువుల ధరలను కూడా స్వల్పంగా పెంచటం జరిగినట్లు నివేదికలు పేర్కొన్నారు..

ముఖ్యంగా టీ, చక్కెర కిరాసనాయిల్, సిగరెట్లు పెరిగాయని నివేదికలో వెల్లడించారు.

నగరి ఆనులపై పన్నుల విధింపు చర్యలవల్ల కొన్నిచోట్ల యజమానులు ఈ పన్నుల భారాన్ని అడ్డుకున్న వారికే బదలాయించే ఆలోచనా ధోరణిని కనబరుస్తున్నారు

బెంగుళూరు, బొంబాయి, భోపాల్ భువనేశ్వర్, అహమదాబాద్, నగరాలలో కిర్సనాయిల్, చక్కెర, పెట్రోలు, సిగరెట్లు, అధిక ధరలకు మార్కెటులో లభ్యమౌతున్నాయి.

కొన్ని పట్టణాలలో టాక్సీ డ్రైవర్లు టాక్సీల మీటర్ రేటును పెంచాలని అధికారులకు విజ్ఞప్తులు చేసారు కొన్ని చోట్ల ప్రయాణీకులనుండే అధిక రేట్లను వసూలు చేస్తున్నారని ఈ నివేదికలో పేర్కొన్నారు

కలకత్తాలో తక్కువ వెలగల సిగరెట్లు మార్కెటులో కంటికి కనిపించకుండా పోయినవి. కొన్నికాల సిగరెట్లు అయిదునుండి పదిపైసల అధిక రేటుకు లభ్యమౌతున్నాయి. చక్కెర ధర కిలోకు 20 పైసలు పెరిగినప్పటికీ స్టాకువిడుదల కావడంవల్ల రేటు తగ్గిపోగలదని భావిస్తున్నారు.

బిస్కట్లధర కిలో గ్రాము కు రూపాయి పెరిగింది.

చండీగడ్ లో పెట్రోలు, సిగరెట్లు తప్ప ఇతరవస్తువుల ధరలు పెరగలేదు అయితే సిగరెట్లుకూడా మామూలు ధరలకు ఇప్పుడు లభ్యమౌతున్నాయి, అని నివేదికల్లో వెలడించారు.

గౌహతిలో సిగరెట్లు, బియ్యం ధరలు 25 శాతంవరకు పెరిగినట్లు పేర్కొన్నారు. ఢిల్లీలో పెన్ను, పెన్సిల్ తక్కెడధరలు పెరిగినప్పటికీ మిగతా వస్తువులు మామూలు ధరలకు లభ్యమౌతున్నాయి

హైదరాబాద్ లో వర్తకులు, సిగరెట్లను ఉత్పత్తిదారులు నిర్ణయించిన ధరలకన్నా డబ్బాకు. రెండు నుండి ఇరవై పైసలవరకు అధికంగా విక్రయిస్తున్నారు. కిరసనాయిల్ ధర బిందుపైసలు అరాంగా ఉన్నది కాఫీ, టీ మొదలైన ఇతర వస్తువులు మామూలు రేటుకన్న స్వల్పతేడాతో లభ్యమౌతున్నాయని నివేదికలో తెలిపారు.

కర్షకుల ఉద్యమంపై సుఖాడియాతో చర్చలకు ఎస్.ఎస్.పి. సుముఖత

జైపూర్, మార్చి 8 (యుఎన్ ఐ)

ఈ నెల 11వ తేదీనాడు రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ మోహన్ లాల్ సుఖాడియాతో చర్చలు జరుపడానికి కిసాన్ సంపూర్ణ సమితిలో ఒక భాగమైన సంయుక్త సోషలిస్టుపార్టీ ఒప్పుకోవడంతో గంగానగర్ జిల్లాలో 12వ రోజులుగా సాగుతున్న కర్షకి ఉద్యమంలో ఒక కొత్త మలుపు ప్రారంభమయింది

గంగానగర్ జిల్లా కర్షకుల తరఫున ప్రభుత్వంతో కిసాన్ సంపూర్ణ సమితి నడిపిన చర్చలను ఆహ్వానించాలని కోరుతూ సి.పి.ఐ.(మార్క్సిస్టు) నాయకుడు శాసన సభ్యుడు శ్రీ రామానంద అగర్వాల్, పార్టీకార్యదర్శి, సంయుక్తంగా ముఖ్యమంత్రికి ఒక లేఖను పంపారు.

ఎస్.ఎస్.పి శాసన సభ్యుడు శ్రీ కేదార్ నాథ్ నిరాహారదీక్షను విరమింపజేయాలని వారుకోరారు.

ప్రొఫెసర్ కేదార్ నాథ్ గత పీఠ్రవరి 26 నుండి నిరవధిక నిరాహార దీక్ష సాగించారు ఆయన పీ పొట్ల బరువును కోల్పోయారు.

ఫిలిప్పీన్సులో భారత రాయబారి

న్యూఢిల్లీ మార్చి 8

ఫిలిప్పీన్సులో భారతి రాయబారిగా నియమితులైన శ్రీ బి. దేవరాజు తిమ అధికారి నియామక పత్రాలను ఆదేశపు అధ్యక్షుడు ఫెర్డినాండ్ మార్కోస్ గత వారం సమర్పించారు

విమానాలద్వారా పంట పొలాలపై క్రిమిసంహారక మందుల చల్లకం

నిజామాబాద్, మార్చి 8

హైదరాబాద్ చంద్రకాంత్ కాళోజీరావు వారి ద్వారా ఆర్మూర్ పంచాయతి సమితికి చెందిన 16 గ్రామాలలోని పంట పొలాలపై విమానంనుండి క్రిమిసంహారక ఔషధాలను చల్లించారు

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి ఎలాంటి ఆర్థిక సహాయం పొందకుండానే పంచాయతి సమితి అధ్యక్షుడు శ్రీ కె. శ్రీధర్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఇతర ప్రాంతీయులకంటే ఆర్మూర్ వ్యవసాయదారులు శాస్త్రీయపద్ధతుల్లో వ్యవసాయాన్ని వృద్ధిచేస్తున్నారు.

గ్రామ సేవకులకు సస్యరక్షణలో శిక్షణ

నారాయణ్ ఖేడ్, మార్చి 8

నారాయణ్ ఖేడ్ పంచాయితీ సమితి కార్యాలయంలో, గ్రామసేవకులకు సస్య సంరక్షణ శిక్షణ తరగతులను నిర్వహించారు

వ్యవసాయ ఇంజనీరింగ్ శాఖ సూపర్ వైజర్ శ్రీ నూర్ అహమద్ సస్య సంరక్షణ నిమిత్తం క్రిమిసంహారక ద్రవ్యాలను చల్లే పరికరాలను ఉపయోగించే విధానాన్ని గురించి వివరించారు.

సస్య సంరక్షణకార్యకారి శ్రీ నివాసాచారి తరగతులను నిర్వహించారు వివిధ రకములైన పనిముట్లను వాడే విధానాన్ని గురించి గ్రామ సేవకులకు బోధించారు

సమితి అధికారులు శ్రీ యాదగిరి రెడ్డి, నర్సింహారెడ్డి ఆహ్మద్ మొహియొద్దీన్ ప్రభృతులు హాజరైనారు.

రాజ్యసభలో అధికార కాంగ్రెస్ బలం తగ్గిపోయే సూచన

న్యూఢిల్లీ మార్చి 8 (యు ఎన్ ఐ)

త్వరలోజరగే రాజ్యసభ ద్వైవార్షిక ఎన్నికలవల్ల మొత్తం 240 మంది సభ్యులువున్న సభలోఇప్పుడే మెజారిటీ పార్టీగవున్న అధికారపక్షం సంఖ్యాబలం మరికొంత తగ్గిపోతుందని అనుకుంటున్నారు

రాజ్యసభలో అధికారపక్షం సభ్యులు ఇప్పుడు 104 నుండి వున్నారు ఎన్నికలవల్ల ఆనంతరం అధికారపక్ష సభ్యుల సంఖ్య 90కి దిగవచ్చునని భావిస్తున్నారు పదవీవిరమణ చేస్తున్న అధికారపక్ష సభ్యులు 42 మందికాగా 26 స్థానాలను అధికారపక్షం గెలుచుకోలేదని అనుకుంటున్నారు అనేక రాష్ట్రాలలో రాజకీయ పార్టీలమధ్య పొత్తులు అయోమయంగా వున్నందున ప్రతిపక్షాలలోని ఏపార్టీలు లాభిస్తాయో తెలియనప్పటికి స్పష్టంగా తెలియడంలేదు

మిత్రులుపోట్లను సమీకరించడానికి డి. ఎం. కె, అకాలీదళ్, కమ్యూనిస్టు పార్టీలు, ప్రజాసోషలిస్టుపార్టీ వంటి పక్షాలతో జరుపుతున్న యత్నాలు ఫలించినట్లయితే అధికార కాంగ్రెస్ కు నష్టం కొంత తగవచ్చును.

రాజ్యసభలో 79 స్థానాలు వచ్చేనెల 2వ తేదీ ఖాళీఅవుతాయి ఇందులో 75 స్థానాలకు సభ్యులను రాష్ట్రవిధాన సభల సభ్యులుఎన్నుకుంటారు. తక్కిన నాలుగు స్థానాలను రాష్ట్రపతి నామినేషన్ ద్వారా నిర్ణయిస్తారు.

రాజ్యసభ ద్వైవార్షిక ఎన్నికలు మధ్యప్రదేశ్ లో ఈనెల 18వ తేదీ, కేరళ, మహారాష్ట్ర, పంజాబ్ లలో ఈనెల 28వ తేదీ జరుగుతాయి.

సభ్యత్వ కాలపరిమితి ముగుస్తున్న 79 మందిసభ్యులలో ఐదుగురుమంత్రులు కూడా ఉన్నారు కార్మికశాఖమంత్రి శ్రీ డి సంజీవయ్య, శ్రీ ఐ.కె. గుజ్రాల్ డాక్టర్ ఎస్. చంద్రశేఖర్, డాక్టర్ పూలరేణుగుహా, శ్రీమతి జహాన్ రాయ్ పాల్ సింగ్.

ఆంధ్రప్రదేశ్ నుండి శ్రీ సంజీవయ్య తిరిగి ఎన్నికకావడం దాదాపు ఖాయం ఢిల్లికి చేరుపడగూడున్న ఒక రాష్ట్రంలో పెద్దగా పోటీఉండదని ఇంద్రగుజ్రాల్ శ్రీ గుజ్రాల్ మాచెప్పినట్టు తెలుసున్నది. శ్రీమతి జైపాల్ సింగ్ కూడా బీహార్ నుండి తిరిగి ఎన్నికవుతారనిభావిస్తున్నారు.

మిళనాడునుండి డాక్టర్ చంద్రశేఖర్, పశ్చిమబెంగాల్ నుండి డాక్టర్ గుహా తిరిగి ఎన్నిక అవుతారన్నసమ్మకం లేదు.

యు. ఎస్. ఐ. విలేకరులు వివిధ రాష్ట్రాలలో పరిస్థితిని క్రిందివిధంగా అంచనావేసారు.

ఆంధ్రప్రదేశ్

కాంగ్రెస్ చీలిక, కాంగ్రెస్ రెబెల్ పార్టీనుండి కొందరు సభ్యులు విడిపోయి తెలంగాణా ఐక్యసంఘటనను ఏర్పాటు చేయడంవల్ల ఆంధ్రప్రదేశ్ లో అధికార కాంగ్రెస్ వారు రాజ్యసభ స్థానాలనుమాత్రమే గెలుచుకోలేదని భావిస్తున్నారు. తెక్కిన రెండు స్థానాలు ప్రతిపక్ష పార్టీలు కైవశం చేసుకోవచ్చును ఒక స్థానాన్ని తెలంగాణా ఐక్యసంఘటన గెలుచుకోవడం సంభవం. రెండవస్థానం కమ్యూనిస్టులకు, లేదాస్వతంత్రపార్టీకి లేదా ప్రతిపక్ష కాంగ్రెస్ కు దక్కగలదు. స్వతంత్రపార్టీ, మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ తమ అభ్యర్థులను ఇదివరకే ప్రకటించగా, ప్రతిపక్ష కాంగ్రెస్ పోటీ పెట్టదలచినట్టు అభిప్రాయాన్ని సూచించింది

స్వతంత్రపార్టీ అభ్యర్థి విజయంప్రతిపక్ష కాంగ్రెస్ తో కుదుర్చుకునే ఒప్పందంపై ఆధారపడి ఉంటుంది. అధికార కాంగ్రెస్ మిగులు వోట్ సహాయంతో కమ్యూనిస్టు అభ్యర్థి గెలుపొందే అవకాశాలు ఉన్నాయి

అస్సామ్, బీహార్

అస్సామ్ రాష్ట్రంలో రెండు స్థానాలలో ఒక స్థానాన్ని అధికార కాంగ్రెస్ కైవశం చేసుకోవడం ఖాయం కొంత కష్టపడినట్లయితే రెండవ స్థానంకూడా అధికార కాంగ్రెస్ కే దక్కవచ్చు.

బిహార్, రెండవ స్థానానికి ప్రతిపక్ష పార్టీల ఉమ్మడి అభ్యర్థి గెలుపొందే అవకాశాలు విశేషంగా ఉన్నాయని మితవాద కమ్యూనిస్టు పార్టీ నాయకుడు అంటున్నారు.

బీహార్ లో అధికార కాంగ్రెస్ రెండు స్థానాలను సంపాయంగా గెలుచుకుంటుంది. పదవీ విరమణ చేస్తున్న బీహార్ ప్రతినిధులలో ఇద్దరు అధికార కాంగ్రెస్ కు చెందినవారు ఉన్నారు.

తక్కిన ఆరు స్థానాలను జనసంఘం, ఎస్. ఎస్. పి. కమ్యూనిస్టుపార్టీ, ప్రతిపక్ష కాంగ్రెస్, బహుశా పి. ఎస్. పి. కైవసం చేసుకొంటాయి.

ప్రతిపక్ష కాంగ్రెస్ ఇదివరకే ఒక అభ్యర్థిని ప్రకటించింది. ఇతర పార్టీల సహకారం రాంచి తెలుసుకున్నమీదట మరో స్థానాలకు కూడా పోటీ పెట్టగలని పట్టు సాధించుచున్నది.

విధాన సభలో 2వ మంత్రి సభ్యులు ఇద్దరు మితవాద కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థి గెలుపొందడానికి ఇతర పార్టీలకు నుండి అదనపు వోట్లు అవసరం

సంయుక్త సోషలిస్టు పార్టీ రెండు స్థానాలకు పోటీ పెట్టడానికి నిశ్చయించినది. ఇతర ఇతర పార్టీల సహకారం లేనిదే ఎస్ ఎస్ పి అభ్యర్థులు విజయావకాశాలు సన్నగిల్లవచ్చు. రాష్ట్రంలో మంత్రివర్గ సాధన సమస్యపై ఎస్.ఎస్.పి రాష్ట్ర శాఖలో అభిప్రాయ భేదాలు తీవ్రమైనవి కనుక అభ్యర్థుల విజయం అనుమానాస్పదమని అంటున్నారు.

57 మంది శాసన సభ్యులు ఉన్న జనసంఘం ఒక స్థానాన్ని గెలుచుకోలదు. తమ్మా అభ్యర్థిని పోటీ పెట్టడమా లేక ఇతర పార్టీ అభ్యర్థికి మద్దతు ఇవ్వడమా అనే విషయమై పి.ఎస్.పి లాంటి తాంత్రిక కాంగ్రెస్, ఇతర చిల్లర పార్టీలు వంకా ఒక నిర్ణయానికి రాలేదు.

గుజరాత్ లో అధికారంలో ఉన్న ప్రతిపక్ష కాంగ్రెస్, రాజ్యసభ స్థానాలలో రెండుస్థానాలను సునాయాసంగా గెలుచుకోలదు. మూడవ స్థానానికి కూడా పోటీ పెట్టడమా అనే అంశాన్ని వంకా నిశ్చయించుకోలేదు. ఐ ఎన్. టి.యు.సి నాయకుడు శ్రీ ఎస్. ఆర్. వాసుదేవ్, కేంద్ర మాజీ మంత్రి శ్రీ మనూభాయ్ షా లను పార్టీ అభ్యర్థులుగా నామినేట్ చేయాలని ప్రతిపక్ష కాంగ్రెస్ యోచిస్తున్నట్టు చెబుతున్నారు.

స్వతంత్రపార్టీ శ్రీ దయాభాయ్ పటేల్ ను తిరిగి నామినేట్ చేసింది. శ్రీ పటేల్ ఇప్పుడు రాజ్యసభలో స్వతంత్ర పార్టీ నాయకుడు. అయితే శ్రీ పటేల్ ను నామినేట్ చేసినందుకు స్వతంత్రపార్టీ రాష్ట్రశాఖలలో అసంతృప్తి ఏర్పడిన సూచనలు కనిపిస్తున్నాయి.

విధానసభలో ఒకేఒక సభ్యుడు వున్న ఎస్.ఎస్.పి. ఒక స్థానానికి పోటీ పెట్టదలచినట్టు ఇదివరకే ప్రకటించింది. ఎడుగురు శాసనసభ్యులుగల అధికార కాంగ్రెస్ కూడా ఇతరపార్టీల సహకారంతో ఒకస్థానానికి పోటీ చేయాలని యత్నిస్తున్నది.

హర్యానా నుండి రాజ్యసభకు ఒకే ఒక స్థానానికి ఎన్నిక జరుగుతుంది. ఆ స్థానాన్ని అధికార కాంగ్రెస్ గెలుచుకుంటుంది.

జమ్ము-కాశ్మీర్ లో రెండు స్థానాలను కూడా అధికార కాంగ్రెస్ కైవసం చేసుకోవచ్చును.

కేరళలో మార్క్సిస్టేతర ఐక్య సంఘటన పార్టీల మధ్య మూడు రాజ్యసభ స్థానాల కేటాయింపు గురించి వంకా అంగీకారం కుదరవలసియున్నది. పరిస్థితి అస్పష్టంగా ఉన్నది. 9 మంది శాసన సభ్యులు ఉన్న మార్క్సిస్టుపార్టీ ఒక స్థానాన్ని గెలుచుకుంటుంది

పంజాబ్ లో రెండు స్థానాలను అకాలీదళ్ సునాయాసంగా గెలుచుకుంటుంది. విధాన సభలో అకాలీదళ్ సంఖ్యాబలం 57. మిత్రపక్ష మంత్రివర్గంలో భాగస్వామి అయిన జనసంఘం ఆకాలీదళ్ కు మద్దతునిస్తుంది.

మూడవ స్థానాన్ని అధికార కాంగ్రెస్ కైవసం చేసుకోవచ్చును.

రాజస్థాన్ లో అధికార కాంగ్రెస్ ఒక స్థానాన్ని, ప్రతిపక్షాలన్నీ కలసి మరొక స్థానాన్ని గెలుచుకోగలవు. మూడవ స్థానం ఇటు కాంగ్రెస్ కు, అటు ప్రతిపక్షాలకు అనుకూలమైన పలితం బట్టి అభ్యర్థి గెలుచుకోవచ్చును

తమిళనాడు విధాన సభలో పెద్ద మెజారిటీ కలిగివున్న డి.ఎం.కె సంఘం ఆరు స్థానాలలో నాలుగు స్థానాలను గెలుచుకోవడం తథ్యం. తక్కిన రెండు స్థానాలలో ఒకదానికి స్వతంత్రపార్టీ, రెండవ దానికి ముస్లిం లీగ్ పోటీ చేస్తాయి.

రాగితీగల చోరీవల్ల టెలికమ్యూనికేషన్ సౌకర్యాలకు ఆటంకం

హైదరాబాద్, మార్చి 8

టెలికమ్యూనికేషన్ మార్గాలపైవేసిన రాగి తీగలను మద్రాసు - విజయవాడ మార్గంలో 32 2 మైలురాయి దగ్గరి కొందరెవరో కత్తిరించి తీసుకుపోవటం వల్ల, రైల్వే కంట్రోల్ శాఖ, దూరపు ఊళ్ళమధ్య కమ్యూనికేషన్ సంబంధాలకు తీవ్రంగా అంతరాయం కలిగిందని టెలిగ్రాఫ్ వ్యవహారాల డైరెక్టర్ నిన్న ప్రకటించారు.

మంత్రి సంజీవయ్యకు తంతి తపాల సిబ్బంది వినతి పత్రం

(ఆంధ్రభూమి విలేకరి)

హైదరాబాద్ మార్చి 8

అఖిల భారత తంతి తపాలాశాఖ సిబ్బంది సమాఖ్య ప్రతినిధులు శ్రీ పారింగ్ పాణి నాయక్ త్రిలోక్ నాథ్ నేతృత్వంలో పట్టణాల కేంద్ర కార్యకలాపాల మంత్రి శ్రీ డి. సంజీవయ్యకు వినతిపత్రం సమర్పించారు

ఫెడరేషన్ లో మినహాయింపు పొందిన రాష్ట్రాల నిబంధనలు సడలించాలని కోరుతూ కేంద్రప్రభుత్వానికి వివిధ కేంద్రాలలో సెడ్యూల్ కులాలకు చెందిన వారిని సెలక్షన్ ఆఫీసర్లుగా నియమించాలని కోరుతూ 16 కోర్కెలతో కూడిన విజ్ఞాపన పత్రాన్ని మంత్రికిఅందచేసారు

మహితాపురంలో గ్రామసహాయక శిక్షణ శిబిర ప్రారంభోత్సవం

మెటుపల్లి మార్చి 8

మెటుపల్లి పరకాయతీ పరిధిలోని మహితాపురం గ్రామంలోని గ్రామ సహాయక శిక్షణ శిబిరానికి సమితి అధ్యక్షుడు శ్రీ వి. వంశీకృష్ణారావు ఆదివారం ప్రారంభోత్సవం జరిగింది.

ఈసందర్భంగా జరిగిన సమావేశంలో గ్రామ సహాయక శిక్షణ శిబిర ప్రాముఖ్యాన్ని వివరిస్తూ బి. డి. ఒ. శ్రీ కె. ఆర్. రంగారావు ప్రసంగించారు.

సమావేశంలో 40 మంది వ్యవసాయదారులు పాల్గొన్నారు.

వ్యవసాయ పరికరాలు, ఇతర వస్తువుల ప్రదర్శిని ఏర్పాటు చేసారు.

కర్నూలు మహిళా కళాశాలతో ఆటల పోటీలు

(ఆంధ్రభూమి విలేకరి)

కర్నూలు, మార్చి 8

పాణి కాళిరెడ్డి వెంకటరెడ్డి ప్రభుత్వ మహిళల కళాశాల క్రీడోత్సవాలు గత శనివారం, స్పెషల్ పోలీస్ పోర్సు కమాండెంటు శ్రీ బి. నాగిరెడ్డి అధ్యక్షతన జరిగాయి.

కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ కె. హేమలతాదేవి అతిథులకు స్వాగతించారు. శ్రీమతి బి. రత్నా నాగిరెడ్డి క్రీడలలో గెలుపొందిన విద్యార్థినులకు బహుమతి ప్రదానం చేశారు.

కుమారి పి. విజయకుమారి బి.ఏ. మొదటి సంవత్సరం విద్యార్థిని కళాశాల చాంపియన్ షిప్ బహుమతి పొందారు.

కుటుంబ నియంత్రణలోని వివిధపద్ధతులను ప్రజలకు వివరిస్తూ శస్త్రచికిత్సలు చేయించుకున్న వారిని ఆదరించవలసిన కార్యక్రమాలకు అందు ఈ తరహ బహుమానాలను సమితి ప్రకటించింది.

జిల్లా వైద్యాధికారి, సమితి అధికారులు రివాడా సదుపాయాలను కలుగజేస్తున్నారు

లావోస్‌లో శాంతి పునరుద్ధరణకు అమెరికా విజ్ఞప్తి

తొలి చర్యకు బాంబింగ్‌ను మానాలని వాషింగన్‌కు రష్యా సలహా

కిలిస్కీ (పారిడా) మార్చి 8

లావోస్ తటస్థత్వాన్ని పునరుద్ధరించడానికి అమెరికా అధ్యక్షుడు నిక్సన్ నొక్కివక్కాణించారు. లావోస్ సరిహద్దులలో ఈ తరహాయుద్ధాన్ని మోహరించనున్నందువల్ల లావోస్ స్వాతంత్ర్యానికి అమెరికా విమాన బలం మద్దతు చెందినదని అనుమానపడుతున్నారు

ఈ తరహా యుద్ధాన్ని వెంటనే ఆపివేయాలని లావోస్ ప్రభుత్వ సైన్యం జరుపుతున్న పోరాటంలో అమెరికన్ విమాన దళం సహాయపడుతున్నదని ప్రెసిడెంట్ నిక్సన్ బహిరంగంగా అంగీకరించడంఇక్కడ ప్రధమం 1962 జెనీవా ఒప్పందాన్ని అనుమతించి లావోస్ తటస్థత్వాన్ని పునరుద్ధరించడంలో తోడ్పడవలసినదిగా కోరుతూ బ్రిటన్ ప్రధానికి, సోవియట్ ప్రధానికి లేఖలు వ్రాశామని అన్నారు.

జెనీవా మహాసభకు సహ అధ్యక్షులుగా బ్రిటన్, సోవియట్ యూనియన్‌లను కోరి ఒప్పందాన్ని అమలు జరిపించడంలో, ప్రతిపక్ష పార్టీలకు ఒప్పందాన్ని అన్నారు జెనీవా ఒప్పందాన్ని పరిరక్షించడానికి 12 దేశాలు లావోస్ తటస్థత్వాన్ని పునరుద్ధరించడంలో తోడ్పడాలని అయిన కోరారు.

సోవియట్ యూనియన్, బ్రిటన్ ప్రధానులకు ప్రెసిడెంట్ నిక్సన్ వ్రాసిన లేఖలను నిన్న వాషింగ్టన్ లోని అనేకశాఖల గాయకులకు అమెరికా విదేశాంగ మంత్రి విలియమ్ రోజర్స్ అందచేశారు

లావోస్ సమస్య పరిష్కారానికి బ్రిటన్ తోడ్పాటు

వియంటెన్, (లావోస్) మార్చి 8

లావోస్ సమస్య పరిష్కారానికి బ్రిటన్ సోవియట్ యూనియన్ లు సమగ్రంగా జోక్యం కాయిలో కృషి చేయాలని బ్రిటన్ నిర్ణయించుకోనడాన్ని లావోస్ ప్రధాని ప్రిన్స్ సౌవన్నపౌమా ఆహ్వానించారు

1962 జెనీవా ఒప్పందాన్నిపూర్తిగా అమలు జరిపించాలని అయన కోరారు. అమెరికా అధ్యక్షులు నిక్సన్ లావోస్ లో శాంతి పునరుద్ధరణకు సహకరించవలసినదిగా బ్రిటన్ సోవియట్ యూనియన్ లను అభ్యర్థించడంపై వ్యాఖ్యానించవలసి కోరగా 1959లో జెనీవా సమావేశ అధ్యక్షులు చైనా సహకారాన్ని కోరారు అన్నారు. లావోస్ లో 67 వేల ఉత్తరవియత్నాం సైనికులున్నారని అయన ధృవపరిచారు ఉత్తర వియత్నామ్ సైనికులతో తలపడవలసి వచ్చినప్పుడల్లా తమ స్వయంఅభ్యర్థనపై అమెరికా విమానం బలం తోడ్పడుతున్నదని లావోస్ ప్రధానిస్పష్టంచేశారు.

అమెరికా అధ్యక్షులు నిక్సన్ లేఖ

లండన్ మార్చి 8

అమెరికా అధ్యక్షులు నిక్సన్ వ్రాసిన లేఖ బ్రిటన్ ప్రధాని హెరాల్డ్ విల్సన్ అందచేశారు బ్రిటన్ ప్రధాని విల్సన్ ఈ లేఖ ఆధారంగా పార్లమెంటులో ప్రకటన చేస్తారు. లావోస్ లో శాంతిస్థాపనకై చేయవలసిన మేరకు చర్యలు చేపట్టాలని ఆ ప్రతిలో అన్నారు.

సోవియట్ యూనియన్ షరతు

మాస్కో, మార్చి 8

లావోస్ లో శాంతిస్థాపనకు తొలి చర్యగా అమెరికా విమానదాడులను ఆపివేయాలని సోవియట్ యూనియన్ కోరింది

అమెరికా బాంబింగ్ ను మానివేయడం, లావోస్ లో ఇతర కాలదోషాన్ని నిలిపివేయడంవల్ల ఆ దేశ మంతటా స్థానాన్ని పునరుద్ధరించడానికి వీలవుతుందని సోవియట్ అధికారవార్తా సంస్థ "టాస్" ఒక వ్యాఖ్యలో ప్రకటించింది. 1962 జెనీవా ఒప్పందం విషయమవడానికి బాధ్యతలు ఎవరిదో గ్రహించి బాధ్యతగా వ్యవహరించాలనికోరింది

ధరలు పది శాతం పెరగగలవని మొరార్జీ అంచనా

న్యూఢిల్లీ, మార్చి 8 (పి టి.ఐ)

బడ్జెట్ లోటును భర్తీ చేయడానికి కొత్త బడ్జెట్ ప్రతిపాదనలలో కొత్త పన్నులు విధించడంవల్ల, ఈ ఆర్థిక సంవత్సరం చివరలోగా ప్రతి వస్తువు ధర సగటున పది శాతం పెరగే ప్రమాదముందని శ్రీ మొరార్జీదేశాయ్ అన్నారు.

పార్లమెంటు కాంగ్రెసు అధ్యక్షులలో పలువురు వారిపక్షాన కొందరి సంపన్నులలో శ్రీ మొరార్జీదేశాయ్ సంవాదికి కలుగజేసారు. నా పలికిన ఒక సంవత్సరంలో పాలనాధికారి మోమిని అధికారి కాంగ్రెస్ అధ్యక్షుడు ఇచ్చారనీ, కాని ఈ బడ్జెట్ ప్రతిపాదనలు అటువంటి సూచనలకు అవకాశం ఇవ్వడం లేదని ఆయన అన్నారు.

ఈ పదవ పంచవర్షప్రణాళికలో అల్పస్థాయి పర్యాతాలపై కూడా అభివృద్ధి వుంది కాని హిమాలయాలలో లభించేఔషధమొక్కలు ఎక్కువగా ఉంటుందని ఉత్తరప్రదేశ్ హిల్ ఏరియాస్ అథారిటీ శ్రీ యు.సి.పాండే చెప్పారు. ఉత్తరప్రదేశ్ లో పిథోరాగడ్ జిల్లాలో ఎత్తయిన ప్రాంతాలలోనూ అలలలో ఈ ఔషధిని పెంచుతున్నారని ఆయన చెప్పారు

ఈ ఔషధిలో తక్కువ రావడానికి పన్నెండేళ్ళు పడుతుంది. పన్నెండేళ్ళపాటు పెంచినతరువాతనే తగిన పనిచేయడానికి వస్తుంది.

ఈ ఔషధ ఎగుమతి ద్వారా విదేశీ మారకద్రవ్యమారకం ఆర్జించవచ్చని ఆశిస్తున్నారు.

కాన్సర్ చికిత్సకు వనమూలిక

పిథోరాగడ్, మార్చి 8 (పి టి ఐ)

హిమాలయాలలో ఉన్నతిప్రస్తుత శ్రేణులలో లభించే ఒకవన మూలిక కాన్సర్ చికిత్సకు ఉపయోగపడే అవకాశం ఉన్నదని పిథోరాగడ్ కు చెందిన ఒక రోగం పరిశోధనవల్ల తెలియగలదని లాటిన్ భాషలో దీని పేరు "భూకైలమ్ ఏమెరికా"

ఈ పదవ పంచవర్షప్రణాళికలో అల్పస్థాయి పర్యాతాలపై కూడా అభివృద్ధి వుంది కాని హిమాలయాలలో లభించేఔషధమొక్కలు ఎక్కువగా ఉంటుందని ఉత్తరప్రదేశ్ హిల్ ఏరియాస్ అథారిటీ శ్రీ యు.సి.పాండే చెప్పారు. ఉత్తరప్రదేశ్ లో పిథోరాగడ్ జిల్లాలో ఎత్తయిన ప్రాంతాలలోనూ అలలలో ఈ ఔషధిని పెంచుతున్నారని ఆయన చెప్పారు

ఈ ఔషధిలో తక్కువ రావడానికి పన్నెండేళ్ళు పడుతుంది. పన్నెండేళ్ళపాటు పెంచినతరువాతనే తగిన పనిచేయడానికి వస్తుంది.

ఈ ఔషధ ఎగుమతి ద్వారా విదేశీ మారకద్రవ్యమారకం ఆర్జించవచ్చని ఆశిస్తున్నారు.

గారేయపురం పాఠశాల భవనం నిర్మాణానికి చర్యలు

కర్నూలు, మార్చి 8

కర్నూలుకు 6 మైళ్ళలోవున్న గార్లదిన్నెపురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం మార్చి 4 సాయంకాలం జరిగింది. జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ ఎం లక్ష్మీకాంతరెడ్డి అధ్యక్షోపన్యాసమిస్తూ, పక్కన భవనం. ప్రశాంతి వాతావరణములో విద్యార్థులు చదువుకోవడానికి విద్యార్థులు ఉల్లిదండ్రులు తమ వాటా విరాళాలనిచ్చి సహకరించాలనియు పరిషత్తువాటా నిధిని పెంచి చక్కని భవననిర్మాణం ప్రారంభింపబడుతుందనియు అన్నారు

ప్రధానోపాధ్యాయుడు శ్రీ బి లక్ష్మీనారాయణ వార్షిక నివేదికను సమర్పించారు

సానికి పంచాయతి అధ్యక్షుడు శ్రీ బి. సి. రామకృష్ణారెడ్డి, భవననిర్మాణానికి భవన నిర్మాణ సంఘం వాటాత్వాలో పరిషత్తువారికి చెల్లింపబడుతుందని వాగ్దానం చేశారు.

ఉపాధ్యాయ శ్రీ బి. పి. రామకృష్ణారెడ్డి జండా ప్రతిజ్ఞ చేశారు. శ్రీ బి. వి. శేషారెడ్డి, విజ్ఞానవిషయ ప్రదర్శనశాలకు, శ్రీ పి.కృష్ణారెడ్డి శాస్త్రప్రదర్శనశాలకు బి వి నాగిరెడ్డి ఆటలకుకి పోటీలకు ప్రారంభోత్సవం చేశారు

వివిధ పోటీలలో గెలిచినవారికి బోడుమూరు సమితి అధ్యక్షుడు శ్రీ కె. వేణుగోపాలరెడ్డి బహుమతి ప్రదానంచేశారు.

తదుపరి విద్యారంగ విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహింపబడినవి.

కర్నూల్ జీవిత భీమా సిబ్బంది సామూహిక బైఠాయింపు దినం

కర్నూల్, మార్చి 8

అఖిల భారత భీమా ఉద్యోగుల సంఘం పిలుపునుసరించి కర్నూల్ శాఖకు చెందిన జీవితభీమా కార్పొరేషన్ ఉద్యోగులు ఇటీవల ఆఫీసు వేళల తరువాత మూడు గంటలసేపు సామూహిక బైఠాయింపు దినాన్ని జరిపారు.

ఆటోమేషన్ యంత్రాల నిలుపుదల చేయాలనీ, కార్మికులను మన్నించాలనీ, మూడు నెలలక్రితం నివ్వాలనికోరుతూ సామూహిక బైఠాయింపు దినాన్ని జరిపారు.

కర్నూలు వెనుకబడిన జాతుల సంఘం

కర్నూలు, మార్చి 8

కర్నూలు పట్టణ వెనుకబడ్డ జాతుల సంఘం ఎన్నికలు ఇటీవల శ్రీ తిరుగడంచ వెంకటస్వామి అధ్యక్షతన అందు నూతన సంవత్సరానికి ఈదినవ తలిపిన కార్యవర్గ సభ్యులను ఎన్నిక చేశారు.

అధ్యక్షులు శ్రీ కె. వెంకటస్వామి ఉపాధ్యక్షులు శ్రీ సుంకన్న, అబ్దుల్ సమాజ్ కార్యదర్శి, శ్రీ బి. జి. రాజ్ సంయుక్త కార్యదర్శి, శ్రీ సలామ్ బాషా, పి. పిచ్చన్న కోశాధ్యక్షులు శ్రీ యం.పి. సూర్యకార్.

టీవల నగరంలో జాతీయగనుల అభివృద్ధిసంస్థవారు గోల్కొండవజ్రాలను వేలంవేసిన సందర్భంలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వజ్రాలను పరిశీలించిన దృశ్యం.

నిపుణుల శిక్షణకు ప్రాధాన్యం

సోవియట్ యూనియన్, నిపుణుల శిక్షణారంగంలో ముఖ్య సమస్యల నెదుర్కొంటోంది. ఉన్నత పాఠశాల యొక్క సాంప్రదాయమైనగతులను విస్తృతమైనర్పడం, నూతన విషయాలలో విద్యాభ్యాసాలను, విద్యా పీఠాలను బాగా రంభించడ, -జోధనావిధానాలను మెరుగుపరుచడం-యివే ఆ సమస్యలు. ఇవన్నీ ఒకేసమయంలో ఏడురవుతున్నాయి.

గత దశాబ్దంలో, యువ నిపుణుల గ్రాడ్యుయేషన్ విషయంలోసోవియట్ యూనియన్ ప్రత్యేక రేటును సాధించింది. మూడు సంవత్సరాల క్రితమే సోవియట్ యూనియన్ అమెరికాలోని మొత్తం విద్యార్థుల సంఖ్యను చేరుకొంది. ఇంజనీరింగు వృత్తులకు సంబంధించినంతవరకు, ప్రస్తుతం సోవియట్ యూనియన్ లో ఒక అమెరికన్ కాలేజీ గ్రాడ్యుయేట్టుకు, నలుగురు పంతొమ్మిదు యువ ఇంజనీర్లు ఉన్నారు.

సోవియట్ యూనియన్ ఒక్కొక్క నిపుణుని శిక్షణకై 850 మొదలు 900 రూబుళ్ళవరకు ఖర్చుచేస్తోంది ఈ సంవత్సరం దేశంలోని మొత్తం విద్యార్థుల సంఖ్య 8 మిలియన్లకు చేరింది. ఈ అభివృద్ధి వేగాన్ని తగ్గించే ఉద్దేశ్యం సోవియట్ యూనియన్ కులేదు. ఆదేశంలో విద్యా మనోవికాసాలకూ, శిక్షణకూ ఖర్చు చేస్తున్న మొత్తాలను పోల్చినట్లయితే సోవియట్ సాయుధత్వం ఉన్నత పాఠశాల యొక్క సమస్యను ఎంత తీవ్రంగా ఆలోచిస్తూందన్నది స్పష్టమవుతుంది. ప్రభుత్వ బడ్జెట్ లో యీ మొత్తాలు రెండూ దాదాపు సమానం.

వ్యూహంలాగే, సోవియట్ యూనియన్ లో ఉన్నత విద్యనభ్యసించగోరే విద్యార్థుల సంఖ్య పెరుగుతోంది" స్వీడన్ లో నైతే యువకులందరికీ సెకండరీ విద్య నిర్బంధం చేయబోతున్నారు. అందువల్ల కూడ విద్యార్థుల సంఖ్య మరింతగా పెరుగుతుంది.

దీని కెదుర్కొనేందుకవున్న ఒకే ఒక దారి క్రొత్త ఉన్నతవిద్యా సంస్థలను ప్రారంభించడమే. ప్రభుత్వప్రణాళికా సంఘం యీ విషయాన్నే ఆలోచిస్తూంది. ప్రతి సంవత్సరం సోవియట్ యూనియన్ లో క్రొత్త పాఠశాలలు వెలుస్తున్నాయి గత మూడు సంవత్సరాలలోనూ దేశంలో కొత్తగా 36 ఉన్నత పాఠశాలలు ప్రారంభించబడ్డాయి.

అయితే యీ విధానం ఎల్లకాలమూ సాగదు. అతి సమరులు మంచి భవిష్యత్తు ఉన్న విద్యార్థులను ఎంచుకోవడంలో ప్రవేశ పరీక్షల అవసరం పెరుగుతూంది. క్రొత్త పాఠశాలలు ప్రారంభించడమన్నది దీనిలో ముడిపడే వుంటుంది.

మేధాశక్తి పెంపుదల

ఈ క్రొత్త ఉన్నత పాఠశాలలను విధ ప్రాంతాలకు పంపిణీ చేయడమన్నదే మరో ముఖ్య సమస్య ఈవిషయంలో సుదూర ఉత్తర ప్రాంతం, సైబీరియా దూరపు ప్రాచ్యం మధ్య ఆసియా ప్రాంతాలకే ప్రాధాన్యత యివ్వబడుతుందనివిశ్వసించబడుతోంది ఈవిధంగా "తూర్పుగా మారడం" దేశంలోని అల్ప జనసమర్థం అల్ప అభివృద్ధిగల ప్రాంతాలను మరింత అభివృద్ధి పరచాలన్న దేశపు అంతరంగిక విధానాని కనుగుణంగానే వుంది. ఇదిరాష్ట్రాలలోని మేధాశక్తిని పెంచే ప్రయత్నాన్ని కూడా తెలుపుతోంది. ఈ మార్పువల్ల పలు ప్రాంతాలలో మేధావి వర్గాలు స్థిరపడ్డాయి. రానున్న సంవత్సరాలలో ఈప్రాంతాలు పలు మారు పెప్పలబడుతుంగా ఆర్థికంగానూ, సాంఘికంగానూ అభివృద్ధి పొందగలవు

ఎలాంటి నిపుణులు [illegible] చేయడాలో తెలుసుకోవడం [illegible] దేశ అవసరాలు, అర్థిక [illegible] ఒహుమతి లభించినది.

వ్యాపారమబట్టి నిర్ణయింప బడుతోంది. పూర్వం లాగేజిక్స్, గణితము, కెమిస్ట్రీ, బయాలజీ, మెకానిక్స్ వైద్య టెక్నిక్స్ మొదలైన ప్రాథమిక విజ్ఞాన శాస్త్రాలలో నిపుణులైనవారు అత్యధికంగా పట్టభద్రులు చేయబడ్డారు. నూతన విషయాలలో అంటే ఆప్టమైజ్ మాథమాటిక్స్ ఆటోమేటెడ్ కంట్రోల్ పద్ధతులు విద్యుత్పరికరాల రూపకల్పన, వాటి తయారు, ఉత్పత్తి నిర్వాహక సంఘం, యాజమాన్యం మొదలగువాటిలో చాలామందికి శిక్షణ యివ్వబడుతుంది.

కాలం గడిచేకొద్దీ, విజ్ఞానశాస్త్రం సాంకేతిక శాస్త్రం అభివృద్ధి చెందడం వల్ల యిన్నిరకాల విషయాలు ఏర్పడ్డాయి. కేవలం పైన చెప్పిన విషయాలను మాత్రమే ప్రాధాన్యత యివ్వడం లేదు. సోవియట్ యూనియన్ ఇటీవల సంవత్సరాలలో దేశంలో సమర్థమైన సర్వీసును ఏర్పరచేందుకు ప్రయత్నిస్తూంది. సర్వీసులలో, మొట్టమొదట వాణిజ్యంలోనూ, పౌర సేవలోనూ నిపుణులైన కార్మికుల సంఖ్య మూడు రెట్లు చేయాలని భావిస్తూంది ఈ సంవత్సరం సెప్టెంబరులో ఉక్రెయినాలోని పత్రికలను నారింలో పబ్లిక్ సర్వీస్ శిక్షణా సంస్థ ఒకటి ప్రారంభించబడింది దేశంలో నెలకొల్పబడిన అటువంటి వాటిలో అది మూడవది

స్వల్పకాలిక దీర్ఘకాలిక సమస్యలు

హోటళ్లు, పిడుగులు, ఆహార పరిపరా సంస్థలు పర్యాటకంగానూ, పరిపాలనాంతంగానూ నిర్వహించేందుకు నిపుణులవసరమని సోవియట్ యూనియన్ భావిస్తోంది ఇందుకవసరమైన ఉన్నతాధ్యక్షులను సిబ్బందినివారిప్పుడు తర్ఫీదు చేస్తున్నారు

అన్నిటికంటే ముఖ్య సమస్య విద్యార్థులను ఉత్తమమైన పద్ధతులలోతర్ఫీదు యివ్వడం. హయ్యర్ స్పెషలైజ్డ్ సెకండరీ ఎడ్యుకేషన్ మంత్రిత్వశాఖలు, విద్యార్థుల పరిశోధనా కార్యక్రమాన్ని పోత్సహించే విధంగా విశ్వవిద్యాలయ కళాశాలల పరిపాలనను నిర్వహిస్తుంది

ఆధునిక ప్రపంచంలో, నిపుణులు, కార్యనిర్వాహకులు మాత్రమే ఉంటే చాలదు. నూతన శాస్త్రీయ భావాలు సిద్ధాంతాలను ధైర్యంగా సమర్థించేవారు, క్రొత్త ప్రయాణాలు చేయుటకు వీరులు చాల అవసరం, క్రొత్త ఐస్ స్కేట్స్, లండాపూలు ప్రస్తుతం కెంబ్రిడ్జికి చెందిన యువశాస్త్రజ్ఞులు కావాలి. ఈ విధంగా సోవియట్ ఉన్నత పాఠశాల స్వల్పకాలిక, దీర్ఘకాలిక లక్ష్యాలను ఏర్పరచుకొంది. వాటి నిచేరడంలో అది నిస్సందేహంగా విజయవంతమవుతుంది.

నర్సాపూర్‌గ్రామాల్లో నీటి సరఫరాకు బృహత్ పథకాలు

నర్సాపూర్, మార్చి 8

నర్సాపూర్ సమితి ప్రాంతంలోని మంచినీటి సౌకర్యాలు లేని గ్రామాల్లో లోతుబావుల త్రివ్వడం పథకం అమలు జరపాలని తీర్మానించారు.

ఈ పథకాన్ని పూర్తి చేయడంలో జిల్లా కలెక్టరు శ్రీ ఎస్ చక్రవర్తి తన ఆసక్తిని తెలియజేశారు స్వచ్ఛంధ సంస్థ పాత్రికామికి సంస్థ పంపించిన భూగర్భ శాస్త్రజ్ఞుడు పాంబండి, లింగోజిగూడా గ్రామాలలో పరిశోధనలు జరిపారు. చందూరు గుండ్లమచ్చారు, పాంబండి, అంగోజిగూడా గ్రామాలలో పనిని ప్రారంభించారు

ఈ ప్రాంతపు రైతుల అవసరాలను తీర్చడానికి, రెండు ట్రాక్టర్లు, ఒక సర్వ రక్షక వాహనాన్ని సరఫరా చేయాలనిగా "కేర్" సంస్థను కోరుతూ సమితి ఒక విజ్ఞాపనపత్రాన్ని పంపించిందని అధ్యక్షుడు శ్రీ గుండం వీరయ్య తెలియజేశారు.

ప్రారంభంలో బాక్ డెవలప్ ఆఫీసు మాట్లాడుతూ కెనడా ప్రభుత్వం అంగీకరించిన 2 కోట్ల రూపాయలతో నర్సాపూర్ ప్రాంతంలో భూగర్భ నీటి పథకాలను ప్రభుత్వం చేపట్టిందని తెలియజేశారు.

ఇదేకాకుండా హైదరాబాదు మెదక్ జిల్లాలలోకూడా పనులు కొనసాగుతాయి మెదక్‌జిల్లాలోని ఆర్బాకులలో ఈ కార్యక్రమాలను చేపడ్తారు.

శాసనసభ్యుడు శ్రీ సి. జగన్నాథరావు సభకు హాజరయ్యారు.

అస్సామ్ లాటరీ మూడవ డ్రా

షిలాంగ్, మార్చి 8 (పి.టి.ఐ)

అస్సామ్ ప్రభుత్వ లాటరీ మూడవ డ్రాలో రెండున్నర లక్షల రూపాయల ప్రథమ బహుమతి కె. 74706 నెంబరుల టిక్కెట్టుకు లభించినది.

బి. 1-949, బి. 16105 నెంబరుల రెండు టిక్కెట్టుకు 50 వేల రూపాయల ఒహుమతి లభించినది.

రాయలసీమ అభివృద్ధి వ్యవహారాలపై నగరంలో గోష్ఠి

న్యూఢిల్లీ, మార్చి 8

వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి, ప్రణాళికా రచన-రాయలసీమ పరిస్థితుల పరిశీలన అనేనినయమై నగరంలో మూడు రోజులపాటు జరిగే గోష్ఠిని ఈనెల 13వ తేదీన ప్రణాళికా సంఘ సభ్యులు శ్రీ బి వెంకటప్పయ్య ప్రారంభిస్తారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన రాయలసీమ అభివృద్ధి ప్రణాళికా వ్యవహారాల మండలి ఈ గోష్ఠి సమావేశాన్ని నిర్వహిస్తున్నది.

నీటిపారుదల భూసారి రక్షణ జలాల వినియోగం, వ్యవసాయం, మెట వ్యవసాయం, భూగర్భజలాల వినియోగం, గనుల త్రవ్వకం, ఖనిజాలు, ప్రాంతీయ ప్రణాళికారచన వంటి విషయాలలో నిపుణులు ఈ సమావేశానికి హాజరవుతారు.

ఈ సమావేశంలో వెనుకబడిన ప్రాంతాలకు సంబంధించి పనుగల్ప్ పాంతీయ ప్రణాళికారచనకు విషయమై క్రొత్త అభిప్రాయాలు వెల్లడి కావచ్చనీ, వాటికి సరియైన రూపకల్పనరచగలదనీ ఆశిస్తున్నారు. అయా సమస్యల మూల కారణమేమిటో తెలుసుకొని రాయలసీమ ప్రాంతం అంతటినీ అభివృద్ధి పరచడానికే రాయలసీమలో వివిధ ప్రాంతాలను అభివృద్ధి పరచడానికి ప్రణాళికలు రూపొందిస్తారు. వివిధ రంగాలలో ఎంతో పెట్టుబడికావలసి వస్తుందీ. వనరుల సేకరణ ఎలా జరుగవలసి ఉన్నదీ కూడా పరిశీలిస్తారు.

'చైనీస్ ఆయుధాల సరఫరా ఐనట్టు దాఖాలా లేదు'

బెంగాల్ ఉపముఖ్యమంత్రి జ్యోతిబాసు ప్రకటన

కలకత్తా, మార్చి 8 (యు.ఎన్.ఐ)

పశ్చిమబెంగాల్‌లో చైనా ఆయుధాలు తీసుకోనిరాగా "ఈ విషయం నేను దాఖాలు పనిమీద నిస్తున్న సహచరులకే మీకు తెలియజేస్తాను" అని శ్రీ బాసు సమాధానం ఇచ్చారు.

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబాసు నిన్న పత్రికా విలేకరులతో అన్నారు "బెంగాల్‌లో ఉత్పత్తి అయిన ఆయుధాలేవీ మాకు పట్టుబడలేదు"అని ఆయన అన్నారు.

చైనా ఆయుధాలు అస్సామ్‌ద్వారా పశ్చిమబెంగాల్‌కు వచ్చే అవకాశం ఉన్నదని కేంద్ర హోంశాఖ మంత్రి శ్రీ నవాజ్ ప్రకటనపై వ్యాఖ్యానించాలని విలేకరి కోరగా "ఈ విషయం మాకేమీ తెలియదు" అని శ్రీ బాసు అన్నారు

ఉత్తర బెంగాల్‌లో భాగ్ డోగ్రా వద్ద ఇరవై నాలుగు పరగణాలజిల్లాలో బసిరట్ వద్ద వైమానికులు ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారని పత్రికలలో వెలువడిన వార్తలను కొందరు విలేకరులు ఆయన దృష్టికి తీసుకోనిరాగా "ఈ విషయం నేను తీసుకోనిరాగా" "ఈ విషయం నేను దాఖాలు పనిమీద నిస్తున్న సహచరులకే మీకు తెలియజేస్తాను" అని శ్రీ బాసు సమాధానం ఇచ్చారు.

ఉప ముఖ్యమంత్రికి ఏ.ఇ.ఓ.ల వినతి పత్రం సమర్పణ

వేములవాడ, మార్చి 8

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ జె.వి. నర్సింగరావు ఈ నెల మొదటి తేదీన వేములవాడ సందర్శించిన సందర్భంలో కరీంనగర్ యూనిట్ వ్యవసాయ విస్తరణాధికారుల సంఘ సభ్యులు ఉపముఖ్యమంత్రిని కలుసుకొని పశువైద్య అధికారులు, జూనియర్ ఇంజనీర్లతో సమానంగా తమ వేతనాలు సవరించవలసిందిగా కోరుతూ ఒక మెమొరాండం సమర్పించారు.

తాముకూడా రైతులవలె ఈ అధికారితో సంబంధంకలిగి ఉన్నామనీ, వారి బాధ్యతానిర్వహణలోని అనేక ఇబ్బందులు తమకు తెలుసుననీ, వారిజీతాలు పెంచవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని శాసనసభ్యుడు శ్రీ సి. హెచ్ రాజేశ్వరరావు, జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ డి.హనుమంతరావు, వైస్ చైర్మన్ శ్రీ వై. హనుమంతరావు, వేములవాడ దేవస్థాన ట్రస్టుబోర్డు అధ్యక్షుడు శ్రీ సి. హెచ్. వెంకటేశ్వరరావు మంత్రికి తెలియచేసారు

సంఘ కోరికలు నెరవేర్చడానికి తప్పక ప్రయత్నించేయగలమని హామీ ఇస్తూ ఆఫీసు పనిని తగ్గించే ఏర్పాట్లు చేసి రైతులను ఎక్కువగా కలుసుకునేలా కలుగచేయవలసిందిగా అక్కడ ఉన్న జిల్లాకలెక్టరుకు ఉపముఖ్యమంత్రి సూచించారు.

జూనియర్ కాలేజీ ప్రిన్సిపాళ్ళుగా అసిస్టెంటు లెక్చరర్ల నియామకం

హర్షపు నిబంధనలను సడలించాలని విజ్ఞప్తి

సిద్దిపేట, మార్చి 8

ప్రభుత్వ కాలేజ్ గజిటెడ్ అధ్యాపకుల సంఘం ఉపాధ్యక్షుడు, కార్యదర్శులు శ్రీయుతులు కె. వి. నరసింహారావు, డి. సూర్యప్రకాశరావు తదితరులు అధ్యాపకులు ఇటీవల చేసిన ఒక పత్రికా ప్రకటనను పురస్కరించుకొని, ప్రభుత్వ కాలేజీ అధ్యాపకుల సంఘం, సిద్దిపేట యూనిట్ సభ్యుడు శ్రీ కె. కనకయ్య ఈ క్రింది ప్రకటన చేసారు.

జూనియర్ కళాశాలలలో ప్రిన్సిపాళ్ళ నియామకం విషయంలో ప్రభుత్వం, ప్రభుత్వ కళాశాలల అధ్యాపకులు, అసిస్టెంటు లెక్చరర్ల మధ్య కొన్ని భేదాభిప్రాయాలున్నాయని ఆయన అన్నారు.

400 25-430-800 గ్రేడు కలజూనియర్ కళాశాల ప్రిన్సిపాల్స్‌గా ఎలా నియమిస్తారని ఆయన ప్రశ్నించారు.

ప్రిన్సిపాల్‌గా ప్రమోట్ చేయడానికి మూడు గ్రూపుల అధ్యాపకులున్నారని వారిలో 1. సెలక్షన్ గ్రేడు సీనియారిటీ కలిగిన హోస్టుగ్రాడ్యుయేట్ స్కూలు టీచర్లు, హెడ్మాస్టర్లు ఇన్ స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్, గజిటెడ్ హెడ్మాస్టర్లు, 2. డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్, స్కూలు అసిస్టెంటు, హైస్కూలు హెడ్మాస్టర్లు, హయ్యర్ సెకండరీ మల్టీపర్పస్ స్కూళ్ళలో అప్‌గ్రేడ్ స్కూలు అసిస్టెంటుగా పని చేసిన అసిస్టెంటు లెక్చరర్లు, 3. బి. ఇడి శిక్షణపొందలేకపోయినా కళాశాలలో విశిష్టానుభవం కల్గిన అసిస్టెంటు లెక్చరర్లు కూడా అర్హులని శ్రీ కనకయ్య సూచించారు

ప్రభుత్వ బి ఓ. ఎమ్. ఎస్. నం. 2186 ఎడ్యుకేషన్ 7-9-1969 నాటి లేఖ ప్రకారం అన్ని అర్హతలు కలిగిన గజిటెడ్ హెడ్మాస్టర్లు, స్కూలు అసిస్టెంటు, హెడ్మాస్టర్లు, వృత్తి అనుభవం కలిగిన అసిస్టెంటు లెక్చరర్లు, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్ళుగా నియమితులవడానికి అవకాశముంది కాని కాని 3వ విభాగంలో చూపించిన బి ఇడి శిక్షణ పొందనటువంటి అసిస్టెంటు లెక్చరర్లకు అలాంటి అవకాశము లేదని వీరిని కూడా ప్రిన్సిపాల్స్‌గా నియమించాలని విజ్ఞప్తి చేసారు.

గ్రామ సేవకులను ప్రభుత్వోద్యోగులుగా గుర్తించాలని విజ్ఞప్తి

పాడ్ నగర్, మార్చి 8

పాడ్ నగర్ పంచాయతీసమితి సమావేశ కేంద్రంలో ఈనెల 3వ జరిగిన గ్రామ సేవకులు గ్రామ సేవికల సమావేశానికి శ్రీ ఎ కృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు సమావేశంలో శ్రీయుతులు యం. రామ్‌దేవరెడ్డి, బుచ్చారెడ్డి యం ఎ. అజీజ్, పి. పెంటయ్య మల్లప్ప, సత్యనారాయణపాల్గొన్నారు.

గ్రామ సేవకులు గ్రామసేవికలను ప్రభుత్వోద్యోగులుగా గుర్తించి వారి ఉద్యోగాలను క్రమబద్ధం చేసి వారికి సర్వీసు రూల్స్ వర్తింపచేయాలని సమావేశం ప్రభుత్వాన్ని కోరుతూ ఒక తీర్మానం ఆమోదించింది. గ్రామసేవకులు గ్రామ సేవికల వేతనాల స్కేళ్ళ సవరించివారికి వారికి సీనియారిటీ ప్రకారం ప్రమోషన్లు యివ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ ఉద్యోగాలనుండి రిటైర్ అయినవారికి తిరిగి ఉపాధికల్పిస్తూ శిక్షణ పొందినవారికి ఉద్యోగ అవకాశాలు కలుగచేయాలని సూచించింది.

ఎకరాకు 52 బస్తాల రాలుబడి

(ఆంధ్రభూమి విలేకరి)

కొత్తగూడెం, మార్చి 8

బుక్కం పంచాయితీసమితికి చెందిన రేగుమానుపాలెం గ్రామరైతు శ్రీ తాట రామయ్య ఐ ఆర్ రకం, వరివంగడాన్ని ఉపయోగించి ఎకరానికి 52 బస్తాల ధాన్యాన్ని పండించారు.

ఈ ప్రాంతంలో ఇంత ఎక్కువ రాలుబడి రావటం ఇదే ప్రథమం.

కావలెను

మంచి నైపుణ్యముగల టైలరు తక్షణమే ఉద్యోగములో చేరుటకు కావలయును.

వివరములకు:

ఫోన్: 42874

"పోయిన స్థాపనము సమకూర్చుకోండి



నెండికముందు, నెండికి తరువాతి ఒక నెల మీరు బలహీనతగా యున్నచో మీరు చిన్నతనమున చదువు పనులు చేయుటవల్ల లేక ఎక్కువ వయస్సు అగుట వలన, నపుంసకత్వానికి, హస్త ప్రయోగము వలన బలహీనతను, మరియు స్త్రీ భోగము చేయు నప్పుడు శీఘ్ర వీర్యస్రవలనను ఆపుశక్తికి చికిత్స చేయబడును. ఈ బాధనుండి మీరును కావలయు నన్ని ప్రఖ్యాతి చెందిన డా॥ మలిక్ (R.M.P.) గారిచే చికిత్స పొందండి.

నోట: మరువకండి ఈ యొక్క మందులు డాక్టర్ మలిక్ గారి సంతకపు పనిముగా 150 సం॥ల నుండి వాడుకలో నున్నవి.

పనిచేయు సమయము రోజు ఉ॥ 9 సం॥ నుండి 1 వరకు సా॥ 5 సం॥ల నుండి 8 వరకు

మోడరన్ డిస్పెన్సరి ఫోన్ నెం 35401

తాజ్ మహల్ హోటల్ ప్రక్కన నారాయణగూడ హైదరాబాద్-29

ప్రతి భాషలోను

స్టాండర్డ్ అంటే



బారతదేశములోని

అత్యుత్తమమైన బ్యాటరీ

డిస్ట్రిబ్యూటర్స్:

బి. ఎ. ఇ సి. (హైదరాబాద్) (ప్రై) లిమిటెడ్

173, 2వ అంతస్తు పతేమైదాన్ సాగర్‌రోడ్, హైదరాబాద్ (ఆ.ప్ర)

nimes-378-1960

సూపర్ సర్ఫ్‌తో ఒక్కసారి వుతికితే ఇంకే ఇతర పౌడర్‌తో 2 సార్లు వుతికిన దానికంటె ఎక్కువ తెల్లదనం బట్టకు కలుగుతుంది



సూపర్ సర్ఫ్‌లో ఒక్కసారి వుతికిన వస్త్రాలు దానికి పోటీయైన ఇతర ఉత్పత్తులలో రెండు సార్లు వుతికిన వస్త్రాల కంటె ప్రాముఖ్యంగా అత్యంత తెల్లదనాన్ని కలిగియున్నవని విపులమైన లేబొరేటరీ శోధనలు మరల మరల నిరూపించాయి. రెండవ రకమును కోరకండి. భారతదేశమందలి ప్రముఖ బ్రాండ్: సూపర్ సర్ఫ్ అడగండి. (సూపర్ సర్ఫ్ అనే గుర్తుగల ప్యాకెట్‌లోను, ప్యాకెట్‌లోను మాత్రమే అమ్మబడుచున్నది.)

సూపర్ సర్ఫ్ అన్నిటికంటె అమిత తెల్లగా ఉతుకుతుంది

(మరే ఇతర తెలుపునిచ్చే పౌడర్‌నూ చేర్చక్కర్లేదు.)

లింటాస్-SU.61-1968

హిందుస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

దేశాలమధ్య అంతరాలు ప్రపంచ శాంతికి హానికరం

ఐక్యరాజ్య సమితి రజతోత్సవాలను ప్రారంభిస్తూ రాష్ట్రపతి హెచ్చరిక

న్యూఢిల్లీ, మార్చి 8 (యుఎస్ఐ)

సంపన్న దేశాలకు, పేద దేశాలకు మధ్య పెరుగుతున్న వ్యత్యాసం పట్ల రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి విచారాన్ని వ్యక్తపరిచారు.

"ప్రపంచ సుస్థిరతకు ఇది ప్రమాదకరమని నా విశ్వాసం" అని ఐక్యరాజ్యసమితి రజతోత్సవాలను ప్రారంభోత్సవం చేస్తూ రాష్ట్రపతి అన్నారు.

ఐక్యరాజ్య సమితి సంఘాల, భ్రాతృసమాజాల ఆధ్వర్యాన జరుగుతున్న ఈ ఉత్సవాలలో ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమాల అధ్యక్షుడు డాక్టర్ మేక్ డయర్ మిడ్‌తో సహా వివిధ దేశాల ప్రతినిధులు హాజరైనారు.

"పేదరికం ఎక్కడ ఉన్నప్పటికీ సర్వత్రా జరిగే అభివృద్ధికి ఆటంకంగా నిలుస్తుందని" ఫిలడెల్ఫియా ఉదంతాన్ని ఈ సందర్భంలో గుర్తుచేస్తూ శ్రీ గిరి హెచ్చరించారు.

పేదరికం నిర్మూలించటం వల్లనే అభివృద్ధి సాధ్యపడగలదని గుర్తించినప్పటికీ పేదరిక నిర్మూలనకు జరుగు స్వల్ప వృద్ధి జరిగిందని ఆయన అన్నారు.

ప్రపంచ వాణిజ్యం సాఫీగా జరిగేందుకు వీలుగా సంపన్న దేశాలు ఆయా దేశాలపై విధించిన నిబంధనలను సడలిస్తూనే విశ్వాసాన్ని ఆయన వ్యక్తపరిచారు.

ఆఫ్రికాలో కొనసాగుతున్న వర్ణ విపక్షత, వలస విధానం కూడా ప్రపంచ శాంతికి మరొక ప్రమాదమని, ఈ పాపానికి చర్యలను రూపుమాపేందుకు ప్రజలంతా దృఢసంకల్పంతో సమష్టిగా కృషి చేయాలని ఆయన అన్నారు.

ఐక్యరాజ్యసమితి ఏర్పడినప్పటి లోపు ప్రపంచ పరిస్థితి ఊహించరానిదిగా ఉండేదని, ప్రపంచ శాంతికి సాధనం ఈ సంస్థ ఒక్కటేనని ఆయన అన్నారు.

అనేక సందర్భాలలో భయానక పరిస్థితులు లేర్పడి రక్షణ కోల్పోయి అశాంతి నెలకొన్న సమయంలో సహితం దీనివల్ల శాంతి స్థాపన సాధ్యపడిందని ఆయన అన్నారు.

అందువల్ల సిద్ధాంతాల వైవిధ్యంగల దేశాలమధ్య సహితం కలుపుగోలు తనం నెలకొని, ఒక దేశానికి సంబంధించిన దేశీయ వ్యవహారాల్లో మరొక దేశం జోక్యం చేసుకోరాదన్న నియమం పాటిస్తే తప్ప, ప్రపంచ భవిష్యత్తు అగాధంగా ఉండే నీళ్లు ఏర్పడదని ఆయన అన్నారు.

గాంధీ శత జయంతి సందర్భంలో, వివిధ దేశాల్లోని ప్రజల్లో "గాంధీజీ జీవిత చరిత్ర ఆయన సేవల పట్ల అభిరుచి కిల్లుతున్నదని ఆయన అన్నారు.

గత దశాబ్ద కాలంలో ఐక్యరాజ్య సమితి అభివృద్ధి కార్యక్రమాల క్రింద ప్రభుత్వానికి సంబంధించిన 52 అభివృద్ధి కార్యక్రమాలకు ఇతర అనేక సంస్థల కార్యక్రమాలకు ఈ సంస్థ ఇతోధిక సహాయం చేసిందని ఐక్యరాజ్య సమితి అభివృద్ధి కార్యక్రమాల అధ్యక్షుడు శ్రీ మెక్ డయర్ మిడ్ అన్నారు.

ఐ.యస్.యు యస్.ఎ. అధ్యక్షులు శ్రీమతి సావిత్రినిగమ్ కూడా ప్రసంగించారు.

వైజ్ఞానిక పరిశోధన సంస్థ అధికారిపై ఆరోపణ సరికాదు

దర్యాప్తు కమిటీ అభిప్రాయం

న్యూఢిల్లీ మార్చి 8 (పి.టి.ఐ)

వైజ్ఞానిక పారిశ్రామిక పరిశోధనా సంస్థ ప్రస్తుత డైరెక్టర్ జనరల్ డైరెక్టర్ ఆత్మారామ్‌పై చేసిన ఆరోపణలలో ఏ ఒక్కటీగూడా సరియైనవి కావని ఈ సంస్థ వ్యవహారాలను విచారించిన సుప్రీంకోర్టు మాజీ ప్రధానన్యాయమూర్తి శ్రీ ఎ. కె. సర్కార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన దర్యాప్తు కమిటీ అభిప్రాయ పడినది.

ప్రభుత్వానికి ఈ కమిటీ అందచేసిన నివేదికలోని తొలిభాగంలో డాక్టర్ ఆత్మారామ్ నియామకం ఎట్టి నియమ నిబంధనలకు వ్యతిరేకంగా జరుగలేదని స్పష్టం చేశారు.

కేంద్ర సమాచార సర్వీసు

పునర్నిర్మించనున్నటు శ్రీసత్యనారాయణసిన్హా వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 8

కేంద్రసమాచార సర్వీస్‌ను పునర్నిర్మించదలుస్తున్నట్టు కేంద్ర సమాచార బ్రాడ్ కాస్టింగ్ శాఖ మంత్రి శ్రీ సత్యనారాయణసిన్హా నిన్న ఇక్కడ సూచించారు

సెంట్రల్ ఇన్ఫర్మేషన్ సర్వీస్ అసోసియేషన్ వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ తమ మంత్రిత్వశాఖ కేంద్ర సమాచార సర్వీస్‌ను పునర్నిర్మాణం చేయడానికి ప్రతిపాదనలను పరిశీలించడం పూర్తి చేసినదని ఈ సర్వీస్‌ను సంస్కరించుతామని శ్రీసిన్హా తెలిపారు.

కేంద్ర సమాచార సర్వీసు అధికారులు సమాచార బ్రాడ్ కాస్టింగ్ సర్వీసులలో దేశవ్యాప్తంగా పనిచేస్తున్నారని ప్రభుత్వ విధానాలు కార్యక్రమాలను ప్రజలకు తెలుపడంలో వారు ప్రధానమైన బాధ్యతలను నిర్వర్తిస్తున్నారని కేంద్ర సమాచార బ్రాడ్ కాస్టింగ్ శాఖ మంత్రి అన్నారు.

తెలంగాణ ఏర్పాటుకు శ్రీ వాజ్‌పాయ్ వ్యతిరేకత

అహ్మదాబాద్, మార్చి 8

ప్రత్యేక తెలంగాణ ఏర్పాటుకు తాను సుముఖుడు కాదని జనసంఘం అధ్యక్షులు శ్రీ అటల్ బిహారీ వాజ్‌పాయ్ పేర్కొన్నారు.

అహ్మదాబాద్ పౌరసమితి ఆధ్వర్యాన నిర్వహించిన ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ తెలంగాణా సమస్య ఆరక్షణమేనని దానికి ఆర్థిక పరిష్కారాన్నే ఇవ్వాలి కాని రాజకీయ పరిష్కారం కాదని శ్రీ వాజ్‌పాయ్ అన్నారు

భాషా రాష్ట్రాల నిర్మాణం వంటి రాజకీయ పరిష్కారాల్ని ఆంధ్రప్రదేశ్ ఏర్పాటుతో ప్రారంభమైనాయని ఇట్టి రాజకీయ పరిష్కారాల వల్ల సమస్యలు అంతం కాలేదని జనసంఘం అధ్యక్షులు అభిప్రాయ పడినారు

ఇప్పటి రాష్ట్రాలను విభజించినట్లయితే ఒక్క తెలంగాణా రాష్ట్రంతో పోగా ప్రత్యేక విదర్భ, ప్రత్యేక పూర్వాంచల్ ఆ ప్రాంతాలవారు కోరుతారని కోసలు యు.పి. మధ్యప్రదేశ్‌లోను విభజించవలసి వస్తుందని ప్రతి జిల్లా కూడా ప్రత్యేక ప్రతిపత్తి కోరి వచ్చని శ్రీ అటల్ బిహారీ వాజ్‌పాయ్ అన్నారు.

క్రొత్త వేతనాల స్కేళ్ళ ప్రకటనపట భువనగిరి టీచర్ల అసంతృప్తి

భువనగిరి మార్చి 8

కొత్తగా కమిషన్ సిఫార్సుల కోసం ఆశతో ఎదురు చూస్తున్న ఉపాధ్యాయులకు ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన క్రొత్త వేతనాల స్కేళ్ళు ఆశ్చర్యాన్ని కల్గించినట్టు భువనగిరి సమితి ఉపాధ్యాయ సంఘ కార్యదర్శి శ్రీ బి. సర్వయ్య ఒక ప్రకటన చేసారు.

క్రొత్తగా ప్రకటించిన స్కేళ్ళు వల్ల ఉపాధ్యాయులకు వారు ఆశించినంత ప్రయోజనం చేకూరలేదన్నారు. ఉపాధ్యాయులు తమ కనీస కోర్కెల సాఫల్యానికి ఎట్టి ప్రత్యేక్ష నర్యకైనా వెనుకాడరని ఆయన స్పష్టం చేసారు. పరిస్థితి విషమించక ముందే ఉపాధ్యాయుల సమస్యలు, ఇబ్బందులను తొలగించడానికి తగు చర్యలు గైకొనడంతో పాటు వారి కోర్కెలను కూడా ప్రభుత్వం మన్నిస్తుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేసారు.

సోషలిజంపట నమ్మకం సడలటానికి ఆచరణ లోపమే కారణం

నైతిక స్థాయిపతనంపట్ల నందా విచారం

న్యూఢిల్లీ, మార్చి 8 (యుఎస్ఐ)

సంపద సమపంపిణీ, పేదరికాన్ని సమంగా పంచటంగా పరిణమించడం సోషలిజం కాజాలదని శ్రీగుల్జారీలాల్ నందా నిన్న ఇక్కడ ఒక సమావేశంలో మాట్లాడుతూ అన్నారు.

రైల్వేశాఖ మంత్రిగా శ్రీ నందా నియమితులైన సందర్భంగా ఢిల్లీ స్టడీ సర్కిల్ వారు ఏర్పాటు చేసిన సమావేశంలో మాటాడుతూ పై విధంగా అన్నారు.

సైద్ధాంతిక విషయాలన్నవాస్తవికి సోషలిజాన్నే తాను కోరుతానని ఆయన అన్నారు.

తమకు కావలసిన కనీస అవసరాలను పరిభుక్తం తీర్చుకోలన్నవిశ్వాసం ప్రజలలో అంతరించిందనీ, ఆచరణలో సోషలిజానికి భిన్నంగా ప్రవర్తించటమే దీనికి కారణమని ఆయన తెలిపారు

ప్రజలలో నైతిక స్థాయి దిగజారిపోవడంపట ఆయన హెచ్చరిక చేసారు

కేంద్ర మంత్రితో జపాన్ నిపుణుల చర్చలు

న్యూఢిల్లీ మార్చి 8

జపాన్‌తో కలిసి కమ్యూనికేషన్ సామగ్రి తయారుచేసే పరిశ్రమకు చెందిన పదిమంది ప్రతినిధులు బృందం ఇక్కడ, కేంద్రప్రభుత్వంతో రేడియో సమాచార, కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ సత్యనారాయణసిన్హాను కలుసుకున్నారు నిప్పాన్ టెలికమ్యూనికేషన్ సంస్థ పదిమంది అధ్యక్షులు శ్రీ పినిచిహాసే ఈబృందానికి నాయకుడు.

హిందూమహాసముద్ర ప్రాంతంలో విదేశీ స్థావరాలు ఉండరాదు

ఇండియా, ఇండొనీసియా దేశాల మధ్య అంగీకారం

జకార్తా, మార్చి 8 (ఎ.పి)

హిందూ మహాసముద్ర ప్రాంతంలో విదేశీ స్థావరాలు ఉండరాదని ఇండొనీసియా ఇండియా దేశాలు అంగీకరించాయి.

న్యూఢిల్లీలో చర్చలు జరిపి తిరిగి వచ్చిన విదేశాంగ మంత్రి ఆడమ్ మాలిక్ ఈ విషయాన్ని ప్రకటించారు

ప్రధాని ఇందిరా గాంధీ సూత్రప్రాయంగా ఈ అభిప్రాయాన్ని అంగీకరించానీ, ఐతే లిఖితంగా ఏమీలేదనీ ఆయన అన్నారు.

చక్కెర పరిశ్రమలో కనీస వేతనం 110 రూపాయలు

న్యూఢిల్లీ, మార్చి 8 (యు.ఎస్.ఐ)

శిక్షణలేని సాధారణ కార్మికులకు 110 రూపాయలు, ప్రత్యేక శిక్షణ యోగ్యతలుఉన్న సిబ్బందికి 205రూపాయలు కనీస వేతనంగా ఇవ్వాలని చక్కెర పరిశ్రమ వేజ్ బోర్డు సూచించింది

సెమి స్కిల్డు స్కిల్డు సెమి స్కిల్డు బి స్కిల్డు-వి తిరోగుతుల కార్మికులకు వరుసగా 188 రూపాయలు 125 రూపాయలు, 140 రూపాయలు, 160రూపాయలు ప్రారంభ వేతనంగా ఉండాలని వేజ్ బోర్డు సిఫారసు చేసింది ఇరుత్తి దక్షిణ కేంద్ర ప్రాంతాల సిబ్బందికి వరుసగా జీతాలు

మహారాష్ట్ర ప్రాంతంలో పనిచేస్తున్న తిరోగుతులకు వరుసగా 123 రూపాయలు, 130 రూపాయలు, 145 రూపాయలు, 170 రూపాయలు నిర్ణయించారు

గుమాస్తాలలో పదిన్నర గ్రేడుకు ప్రారంభ వేతనం 127 రూపాయలు. నాలుగవ గ్రేడుకు 137 రూపాయలు మూడవ గ్రేడుకు 160 రూపాయలు, రెండవ గ్రేడుకు 185 రూపాయలు ఒకటవ గ్రేడుకు 225 రూపాయలు నిర్ణయించారు. ఇవి దేశంలోని నాలుగు ప్రాంతాలకు వర్తిస్తాయి సూపర్ వైజర్ సిబ్బందిని నాలుగు గ్రేడులుగా విభజించవచ్చునని సూచించారు వారి ప్రారంభ వేతనాలు 255నుండి275వరకు ఉంటాయి

వివిధ వర్గాలవారికి సూచించిన కరువుభత్యం మట్టుకు ఆయా ప్రాంతాలనుబట్టి నిర్ణయించారు.

పెంచిన కరువుభత్యం మధ్య ప్రాంతంలో మిగతా అన్ని ప్రాంతాలకంటే తక్కువ ఉన్నది. మహారాష్ట్రలలో అత్యధికంగా ఉన్నది

వేతనాల సవరింపునకు సంబంధించి మొదటి వేజ్ బోర్డు సూచించినవాటిలో ప్రాంతాల ఏర్పాటును రెండవ వేజ్ బోర్డు మార్చలేదు. ఆయా ప్రాంతాలలో స్వల్ప సర్దుబాట్లు చేసారు

రెండవ వేజ్ బోర్డును ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీ భానుశంకరం అధ్యక్షులు.

చక్కెర లెవీ విషయంలో కేంద్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలను ఇతర రాష్ట్రాలంటే భిన్నమైనవిగా చూడాలని బోర్డు సూచించినది.

గిటూ.టీ.పిపరుంలో మొదటి వేజ్ బోర్డు సిఫారసులను ఏడుగురు జులవంతులలెక్కించాలని సూచించగా రెండవ వేజ్ బోర్డు పదిగురుజులను సూచించింది.

1960 నవంబరు ఒకటవ తేదీ తిరిగాక సర్వీస్‌లో చేరిన వారికే వారు ఉద్యోగం చేసిన సంవత్సరాల మేరకు ఈ సౌకర్యం లభిస్తుంది

అలీన దేశాల అధికారుల సాయి సమావేశం

కొలంబో మార్చి 8 (పి.టి.ఐ)

మార్చి 23, 24 తేదీలలో ఇక్కడ జరగనున్న అలీనదేశాల అధికారుల సాయి సమావేశానికి సమావేశంలో ఇండియా అఫ్ఘనిస్తాన్, సింహళం, కంబోడియా ఇండోనేషియా, లావోస్, నేపాల్ మలేషియా, సింగపూర్ విదేశాంగశాఖ కార్యదర్శులు హాజరుకావచ్చునని "డెయిలీ న్యూస్" పత్రిక ప్రకటించింది

ఈ సమావేశంలో బర్మా పాల్గొనడం అనుమానాస్పదమైన విషయమని ఈ పత్రిక ప్రకటించినది.

అలీనదేశాల విదేశాంగ మంత్రుల సమావేశం ఏప్రిల్ 12వ తేదీన దారుస్సలామ్‌లో జరిగినప్పుడుకూడా బర్మా హాజరు కావచ్చునని భావిస్తున్నారు.

సైప్రస్ అధ్యక్షునిపై హత్యా ప్రయత్నం

నికోసియా, మార్చి 8 (రాయిటర్)

సైప్రస్ అధ్యక్షుడు మకారియస్‌ను హత్యచేయడానికి విఫల ప్రయత్నం జరిగింది

ఎవరో వ్యక్తి అయనపై ఆరు సార్లు మరితుపాకి కాల్చాడు

మకారియస్ ఒక హెలికాప్టరులో బైలేరు తుండగా అయనపై హత్యా ప్రయత్నం జరిగింది.

మకారియస్‌కు గాయాలేమీ తగులలేదు. హెలికాప్టరును నడుపుతున్న గ్రీక్ పైలట్‌కు మటుకు గాయం తగిలింది. ఐనప్పటికీ పైలట్ జాగ్రత్తగా హెలికాప్టరును క్రిందికి దించగలిగారు.

ఆర్చిబిషప్ మకారియస్ ఆ తర్వాతి నికోసియా వలుపల ఉన్న ఒక ఆశ్రమానికి కారులో బయలుదేరి వెళ్ళారు.

ఖుర్షీద్ అహ్మద్ జామీ మరణం

హైదరాబాద్, మార్చి 8

సుప్రసిద్ధ ఉర్దూ కవి ఖుర్షీద్ అహ్మద్ జామీ నేడు సాయంత్రం ఉస్మానియా ఆస్పత్రిలో మరణించారు. ఆయన వయస్సు 65 సంవత్సరాలు

జామీ కవిత్వం ఉర్దూ పత్రిక "బర్గ్ ఆవారా" అను పేర్లతో రెండు సంకలనాలుగా వెలువడినవి. గాంధీజీపై ఆయన ఒక గ్రంథం రచించారు. "గుల్ఖారే సెహర్" సాహిత్య అకాడమీ అవార్డు లభించినది. ఉర్దూ గజల్‌కు ఒక క్రొత్త రూపం ఇచ్చిన వారిలో మక్దూమ్ తరువాతి జామీనే పేర్కొంటారు.

శ్రీ జామీ మృతిపట్ల సంతాపం వ్యక్తం చేసారు నవాబ్ నవీ అలీఖాన్, సుప్రసిద్ధ కవి బిహార్ ఖలీల్ ప్రకటనలు జారీ చేసారు.

24 మంది గెజిటెడ్ అధికారులపై అవినీతి ఆరోపణలు

న్యూఢిల్లీ, మార్చి 8 (యు.ఎస్.ఐ)

సి.బి.ఐ గత జనవరిలో దర్యాప్తు చేసిన 442 కేసులలో 24 మంది గెజిటెడ్ అధికారులకు, 122 మంది ఇతర అధికారులకు ప్రమేయం ఉన్నది.

గెజిటెడ్ అధికారులలో ఐదుగురు రైల్వే అధికారులు, నలుగురు రక్షణ శాఖాధికారులు, తంతి తపాలాశాఖాధికారులు, కేంద్ర ఎక్సైజ్ అధికారులు కూడా ఉన్నారు.

19 మంది ప్రభుత్వ ఉద్యోగులపైన, 15 మంది ప్రైవేట్ వ్యక్తులపైన లంచం, మోసం మొదలైన నేరాలకు గాను అభియోగాలు దాఖలైనవి

"ఫిట్ నెస్ సర్టిఫికేట్" కోసం ఒక రైల్వే ఉద్యోగినుండి లంచం అడిగి తీసుకొంటుండగా దక్షిణ మధ్య రైల్వే అసిస్టెంట్ మెడికల్ ఆఫీసరు ఒకరిని పట్టుకున్నారు.

రాయలసీమ అభివృద్ధిపై గోష్ఠి

హైదరాబాద్ మార్చి 8 (పి.టి.ఐ)

వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి ప్లానింగు-రాయలసీమ పరిశీలన అనే అంశంపై ఈ గోష్ఠికి 13వ తేదీన ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేస్తారు.

నీటిపారుదల, భూసారం, నీటిసరఫరా, ఎలెక్ట్రిసిటీ, మెట్టభూములసేద్యం, భూగర్భ జలసంపద, గనులు, ఖనిజ సంపదను వెలికితీయడం మొదలగు అంశాలపై నిపుణులు ఈ గోష్ఠిలో పాల్గొంటారు.

ప్లానింగ్ కమిషన్ సభ్యుడు శ్రీ వెంకటప్పయ్య ఈ గోష్ఠిలో పాల్గొంటారు.

భూసంస్కరణలలో గణనీయమైన ప్రగతి

భూకమతాల గరిష్ఠ పరిమితి సవరింపు కౌలుదారుకు విశేషాధికారాలు

సికిందరాబాద్, మార్చి 8 (యు ఎస్ ఐ.)

గత నవంబర్‌లో ముఖ్యమంత్రుల సమావేశం జరిపిన దానిలో భూసంస్కరణల కార్యక్రమాన్ని త్వరలో పూర్తి చేయడానికి రాష్ట్రాలు పెక్కు చర్యలను తీసుకున్నాయి.

కేంద్ర ప్రభుత్వానికి అందిన సమాచారాన్ని అనుసరించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలోని పెద్దయాలు తలుపివేసించే ప్రాంతాలలో క్రొత్త చట్టాలు విధానాన్ని ప్రవేశపెట్టడానికి చర్యలు తీసుకుంటున్నది. ముఖ్యవాలి కౌలు విధానాన్ని రద్దుచేస్తున్నది. పెద్దయాలు తమవారి భూములను ఇతరులు కాచేయకుండా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శాసనాన్ని చేస్తున్నది

అస్సాం ప్రభుత్వం భూకమతాల గరిష్ఠ పరిమితిని మరికొంత తగ్గించి ఈ పరిమితి మినహాయింపులు, బదిలీలకు సంబంధించిన నియమాలను మరింత కటువు చేస్తున్నది. కౌలుదారులు పాలుకు పంటలు పండించే రైతులకు వారు చెల్లించే భూములపై ఎట్టి హక్కులను ఇవ్వడానికి అస్సాం ప్రభుత్వం యోచిస్తున్నది.

బీహార్ 6 లో రాష్ట్రపతిపాలన కాలంలో ఆ రాష్ట్రంలో కౌలుదారుల హక్కుల రక్షణకు పాటుపడుటకు పెక్కు శాసనాలను చేసింది

బీహార్ భూసంస్కరణల సవరణ చట్టం కౌలుదారు భూస్వాముల మధ్య ఉండే వివాదాలను నిర్మూలించాలో కొన్ని సిబ్బందులను తొలగించడమైంది. భూకమతాల గరిష్ఠ పరిమితిని తగ్గించడానికి, కౌలు దారులను భూములనుండి తొలగించకుండా నివారించడానికి మరికొన్ని చర్యలను బీహార్ ప్రభుత్వం తీసుకొన్నది.

భూ సంస్కరణలకు సంబంధించిన అంశాలను త్వరగా పూర్తిచేయడానికి గుజరాత్ ప్రభుత్వం ప్రత్యేక చర్యలను తీసుకుంటున్నది జూన్ నెల లోగా మిగులు భూముల పంపకం పూర్తి కావలదు

జమ్మూ-కాశ్మీర్ లో భూసంస్కరణల పరిశీలనకు మంత్రిమండలి ఉపసంఘాన్ని వేశారు కేరళలో అత్యంత అభ్యంతరకరమైన భూసంస్కరణల శాసనాన్ని చేశారు.

మహారాష్ట్ర మైసూరు, రాజస్థాన్, తమిళనాడు, ఉత్తరప్రదేశ్ లలోకూడా భూసంస్కరణలను త్వరితగతిన అమలు జరుపుతున్నారు.

వికలాంగుల దినం

న్యూఢిల్లీ, మార్చి 8 (యుఎస్ ఐ)

వికలాంగులదినం మార్చి 15వ తేదీన ప్రపంచవ్యాప్తంగా జరుగుతుంది.

మనదేశంలో కేంద్ర సాంఘిక సంక్షేమశాఖ ఇందుకు సంబంధించిన కార్యక్రమాలను నిర్వహిస్తుంది.

చెవిటి, మూగ, అంధులకు సేవచేసే 30 పైగా స్వచ్ఛందసంస్థలు ఈ కార్యక్రమాలలో సహకరిస్తున్నాయి.

'అధిక పెట్టుబడి'తో నాల్గవ ప్రణాళిక ఆమోదావకాశం

న్యూఢిల్లీ, మార్చి 8 (యు ఎస్.ఐ)

ఈనెల 22వ తేదీన సమావేశం కానున్న జాతీయాభివృద్ధి మండలి నాలుగవ ప్రణాళిక ముసాయిదాను చేసిలేనీ లేకుండానే ఆమోదించడం సంభవం

సమావేశం రెండురోజుల పాటు జరుగుతుంది. ముసాయిదా ప్రకారం ప్రణాళిక పెట్టుబడి 24,855 కోట్ల రూపాయలు. మొదట్లో అనుకున్న మొత్తంకంటే ప్రభుత్వరంగం పెట్టుబడి 1481 కోట్ల రూపాయలు ఎక్కువ. మొదట రూపొందించిన ముసాయిదాలో ప్రభుత్వరంగం పెట్టుబడి 14,398 కోట్లరూపాయలు. ఇప్పుడు పెట్టుబడి 15,879 కోట్లరూపాయలు. ప్రైవేటు రంగంలో పెట్టుబడిని 10 వేల కోట్ల రూపాయలనుండి 8976 కోట్ల రూపాయలు,

రాష్ట్రాలలో విడిగా జరుగుతున్న సమయంలో ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒరిస్సా, తమిళనాడు రాష్ట్రాలు ఇదివరకే క్రొత్త పెట్టుబడి మొత్తానికి తమ సమ్మతిని తెలియజేసాయి.

మొత్తం 12రాష్ట్రాల ముసాయిదాకు సమ్మతి తెలియజేసాయి

ఆంధ్రప్రదేశ్ మొదలైన ఐదు రాష్ట్రాలు తమకు ఎక్కువ పెట్టుబడిని ఇవ్వాలని కోరాయి.

కేంద్రరంగంలో పెట్టుబడి 6,006 కోట్లరూపాయలు ఉంటుంది

రాష్ట్రాలు తమ ప్రణాళికలకు ఎక్కువ పెట్టుబడి అవసరమైతే ఆయా రాష్ట్రాలలోనే రాష్ట్ర ప్రభుత్వాలు ఎక్కువ వనరులను సమీకరించుకోవాలని కేంద్రం సూచించినప్పటికీ రాష్ట్రాలు అందుకు సుముఖంగా ఉన్న సూచనలు కనిపించడం లేదు.

ఉస్మానియా పోస్ట్ గ్రాజుయేట్ తరగతులు

ప్రవేశానికై దరఖాస్తుల స్వీకరణకు గడువు

హైదరాబాద్ మార్చి 8 (పిటిఐ)

ఉస్మానియా విశ్వవిద్యాలయపు ఆర్ట్సు, కామర్స్, సైన్సు, న్యాయశాస్త్రం జర్నలిజం, లైబ్రరీ సైన్సు, మొదలగు పట్టభద్రాంతర కోర్సులలో ప్రవేశముకై అభ్యర్థుల నుండి దరఖాస్తులను స్వీకరించుటకు 19 మార్చి 1970 ఆఖరు తేదీగా నిర్ణయించారు. పరిసరాలలోని పోస్ట్ గ్రాజుయేట్ కేంద్రంలో దరఖాస్తులను స్వీకరించడానికి కూడా మార్చి 19వ తేదీయే చివరిరోజు.

ఆల్బట్రాస్, రాజహంస పడవలు పోర్టుబెయిర్ చేరిక

న్యూఢిల్లీ, మార్చి 8 (పిటిఐ)

ఇవాళ రెండుగోడల క్రితం మద్రాసు నుండి బైలేరిన చిన్న పడవలు "ఆల్బట్రాస్", "రాజహంస" నేడు పోర్టుబ్లెయిర్ చేరుకున్నాయి

22 రోజులలోను ఈ పడవలు 750 మైళ్ళు పయనించాయి

రెండు పడవలలోనూ 8 మంది ఇంజనీర్ అధికారులు పనిచేస్తారు

ఇంజనీర్లు పోర్టుబ్లెయిర్ చేరగానే అక్కడ చేరిన అనేక మంది ప్రజలు పెద్దపెట్టున హర్షధ్వానాలు చేస్తూ స్వాగతం చెప్పారు.

మేజర్ జనరల్ ఎమ్.ఎస్. వాధ్ వారికి స్వాగతం ఇచ్చిన వారలో ఉన్నారు.

రాష్ట్ర తహసీలార్ల సంఘం స్థాపన

హైదరాబాద్ మార్చి 8 (యు ఎస్.ఐ)

రాష్ట్రంలోని తహసీలార్లు ఇటీవల సమావేశమై ఒక సంఘాన్ని స్థాపించుకున్నారు.

పరిపాలనా నిర్వహణలో కీలకపాత్ర వహించే తహసీల్దార్ల వేతనాలు తక్కువగా ఉన్నాయనీ, ప్రస్తుతం 3 వందల నుండి 6 వందల వరకు గల స్కేలు మాత్రమే ఇస్తున్నారని ఈ సమావేశంలో ఆమోదించిన తీర్మానంలో పేర్కొన్నారు. ఈ వేతనాన్ని 4వందల నుండి 8 వందల రూపాయల స్కేలుకు పెంచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు కార్యవర్గ సభ్యులుగా గిరుపాపేర్కొన్న వారు ఎన్నికైనారు

శ్రీ కె. గోపాలన్ అధ్యక్షులు శ్రీ రంగదాసు, కె. నరసింహారావు ఉపాధ్యక్షులు ఎస్. ఏ. రహీమ్ ప్రధాన కార్యదర్శి శ్రీ టి. ఎల్. నరసింహారావు శ్రీ వై. నర్సిరెడ్డి సంయుక్త కార్యదర్శులు శ్రీ యం. శరభియ్య కోశాధ్యక్షుడు

కేంద్ర సమాచార సర్వీసు పునర్నిర్మించనున్నటు శ్రీసత్యనారాయణసిన్హా వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 8

కేంద్రసమాచార సర్వీస్‌ను పునర్నిర్మించదలుస్తున్నట్టు కేంద్ర సమాచార బ్రాడ్ కాస్టింగ్ శాఖ మంత్రి శ్రీ సత్యనారాయణసిన్హా నిన్న ఇక్కడ సూచించారు

సెంట్రల్ ఇన్ఫర్మేషన్ సర్వీస్ అసోసియేషన్ వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ తమ మంత్రిత్వశాఖ కేంద్ర సమాచార సర్వీస్‌ను పునర్నిర్మాణం చేయడానికి ప్రతిపాదనలను పరిశీలించడం పూర్తి చేసినదని ఈ సర్వీస్‌ను సంస్కరించుతామని శ్రీసిన్హా తెలిపారు.

కేంద్ర సమాచార సర్వీసు అధికారులు సమాచార బ్రాడ్ కాస్టింగ్ సర్వీసులలో దేశవ్యాప్తంగా పనిచేస్తున్నారని ప్రభుత్వ విధానాలు కార్యక్రమాలను ప్రజలకు తెలుపడంలో వారు ప్రధానమైన బాధ్యతలను నిర్వర్తిస్తున్నారని కేంద్ర సమాచార బ్రాడ్ కాస్టింగ్ శాఖ మంత్రి అన్నారు.

పాముల విషం ఉత్పత్తి కేంద్రం

మనకంతా జీవితంలో ఒక్కసారి కూడా చేయటానికి ఇష్టంగలిగిన పని వారానికి పలుమార్లు చేసే వ్యక్తి విలియమ్‌హాస్లు. ఈయన వయసు 57 సంవత్సరాలు. విషసర్పాలను సజీవంగా పట్టుకొని విషం తీయటం ఈయనకు వృత్తి.

ఈయన "పాము విషకర్మాగారం" వియామి (ఫ్లారిడా)కి 13 మైళ్ళు దక్షిణాన ఉన్నది. దీనిలో ఈయన 12మంది సిబ్బందిని పెట్టుకొన్నారు. ఈ కర్మాగారంలో 1200 పైచిలుకు ఈజిప్షియన్ త్రాచుపాములు, గాబూన్ వైపర్లు, నల్లత్రాచులు ఇంకా రకరకాల విష సర్పాలుఉన్నాయి. ఈ పాములపెంపక కేంద్రాన్ని చూడటానికి ఏటా 70,000 మందివచ్చి వెళ్ళుతుంటారు. ఇక్కడున్న విషం ఉత్పత్తిసంస్థను ఏటా డజన్లకొలది మంది శాస్త్రజ్ఞులు వచ్చి చూచివెళ్ళుతారు. ఏటా లక్షల డాలర్లకిమ్మతుల పాముపిషం ఈ కేంద్రంలో ఉత్పత్తి చేసి అమ్ముతుంటారు.

శ్రీ హాస్లు సమీప ప్రాచ్య, దూరప్రాచ్య ఆఫ్రికా దేశాలనుంచి పాములను దిగుమతి చేసుకొంటారు. ఇవన్నీ విష సర్పాలు. పాము కాటు మనిషికి రెండు విధాల హాని చేస్తుందని ఈయన చెబుతారు. ఇది ఆయా పాములనుబట్టి ఉంటుందట. ఒక రకం విషం రక్తంలోని ఎర్రకణాలను నిర్మూలిస్తుంది. ఈరకమైన పాము కాటువల్ల రక్త స్రావం చర్మంలోని స్వేద రంధ్రాలనుండా జరుగుతుంది. మరొక రకం విషం నరాలమీద దెబ్బ తీస్తుంది. దీనివల్ల పక్షవాతం గాని, నరాల బలహీనత గాని వస్తుంది.

ఈ పాముల కేంద్రంలో విషం ఉత్పత్తి రెండు ఉద్దేశాలతో చేస్తున్నారు. పాము కాటుకు విరుగుడు మందులు తయారు చేయటానికి ఈ పాముల విషం పనికి వస్తుంది. ఈయన నూటికి పైచిలుకు రకాల పాములను సేకరిస్తాడు. కనుక చాల రకాల విషపు విరుగుడు మందులు తయారుచేయటానికి అవకాశం లభిస్తుంది. ఇది గాక సర్ప విషంవల్ల కొత్త కొత్త ఉపయోగాల పరిశోధన జరుగుతున్నది. "ఈ పరిశోధన చాల ఇటీవలనే ప్రారంభమైంది పదేళ్ళనుంచి మాత్రమే శాస్త్రజ్ఞులు పట్టిగా ఇటువంటి పరిశోధనకు పూనుకొన్నారు" అని శ్రీ హాస్లు చెప్పారు.

ఈ కొద్ది కాలంలోనే అతి రక్త స్రావానికి మంచి విరుగుడు రూపొందింది నొప్పులు తెలియకుండా చేయటానికికూడా దీని నుంచి మందులు తయారుచేశారు. లుకేమియా వ్యాధికి త్రాచుపాము విషం పని చేసే అవకాశం ఉన్నట్టు ఇటీవల పరిశోధనలవల్ల తేలింది. చిట్టెలుకలలో ఒకరకమైన కణితి పెరగకుండా పాము విషం నిరోధించగలదనికూడా తేలింది.

శ్రీ హాస్లు నిర్వహిస్తున్న ఈపాముల కేంద్రంలో రోజూ 200 పాములనుంచి విషంతీస్తారు. ఇక్కడ పాములను పెంచటంలో చాల జాగ్రత్తలు తీసుకొంటారు జాగ్రత్తగా వెచ్చబరిచిన గాజు పంజరాలలో వాటిని ఉంచుతారు.

శ్రీ హాస్లు తన ఎడమచేతికి మందమైన తొ

నేడే చూడండి
మనుషులుమారాలి
దర్శకత్వం వి. మధుసూదనరావు
సంగీతం కె వి మహదేవన్
ప్రకాష్ - సుందర్ హోటల్
రోజూ 3 ఆటలు: 3-30, 6-30, 9-30

నేడే చూడండి

బాలాజీ చిత్రమందిర్
ముషీరాబాద్
రోజూ 3 ఆటలు 2.30 6.00, 9-30
నరసింహటాకీస్ జి. ఆర్. టాకీస్
నాగార్జునసాగర్ హుజూర్‌నగర్

నేడే చూడండి
కత్తియోడు కాంతారావు ద్విపాత్రాభినయం చూచి ఆనందించండి
అజంతా మూవీస్

కాంతారావు (ద్విపాత్రాభినయం) రాజనాల, రాజశ్రీ, ప్రభాకరరెడ్డి, రాజశ్రీ, లక్ష్మి, విజయలలిత
కమల్ - చాదర్‌ఘాట్
సరగమ్ - ఎయిర్‌కండిషన్డ్
సాగర్ - హైదరాబాద్
చిత్రాణి - సికింద్రాబాద్
రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30
లక్ష్మి - పరేంగల్
శ్రీ శారదా ఫిల్మ్స్ రిలీజ్

20వ సంయుక్తవారం



విజయలక్ష్మి - అమీర్‌పేట
రామేశ్వర్ - మీర్జాలగూడ
రోజూ 3 ఆటలు 2-30, 6-00, 9-30
ఎస్.ఎస్.ఎ పి. రిలీజ్

12వ సంయుక్తవారం

ప్యాలస్ హైదరాబాద్ సత్య అల్వాల్
రోజూ 3 ఆటలు: 3-00, 6-30, 9-30
మరియు
సుందర్ బన్సీలాల్‌పేట్ అశోక్ మహబూబ్‌నగర్
రామహనుమాన్ బోధన్ శ్రీకృష్ణటాకీస్ నందిపేట్

నేడే చూడండి!!
మనుషులు మారాలి

శోభన్‌బాబు, హరనాథ్, కాంచన, శారద, రామప్రభ, సుమ, దేవి, భూషణం
సుభాష్ - ముషీరాబాద్
రోజూ 3 ఆటలు 3-00, 6-30, 9-30

నేడే చూడండి
అన్న దమ్ములు
కొత్త పింటు
ఎన్. టి. రామారావు, రాజసులోచన, కైలంగి
అశోక్ - హైదరాబాద్
రోజూ 3 ఆటలు 2 30, 6-15, 9-30

కమల్ - హైదరాబాద్
నేడే చూడండి
ఉదయం 11-00
"వదంతే డబ్బు"
తా: ఎన్. టి రామారావు, పెకేటి శివరామ్ వగైరా

HYDERI
DAILY 3 SHOWS 3-30 6-30 & 9-30
10వ వారం!
ప్రపంచ మంతటా బాండ్ చిత్రాలు బాక్సాఫీసు చరిత్ర సృష్టించినవి మూవీ చిత్రాలు సంవత్సరం, 18 నెలలలో మిలియన్ వసూలయినవి. బాండ్ మూవీ నిపు 3 నెలలలోనే వసూలయినవి



16వ సంయుక్తవారం
జెమిని సమర్పించు
పైసా యా ప్యార్

అశోక్ కుమార్, మాలాసిన్హా, కళ్యాణ్‌జీత్, శశికళ, మరియు కుమార్, సినూజ
దర్శకత్వం సంగీతం:
జావర్ సీతారామన్ బి ఏ రవి
నవరంగ్
హైదరాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30.
సాదియా - గోల్కొండ
అలంకార్ - లాతూర్
బి మరిదేశ్వరరావు అండ్ కంపెనీ రిలీజ్

నేడే చూడండి!
ఎన్ ముఖర్జీ వారి
సంబంధ్

దేవ్‌ముఖర్జి, అంజన (కొత్తతార) ప్రదీప్‌కుమార్, అభిభట్టాచార్య
ఉల్లాస్, నానాపాల్‌సికర్
రాయల్ - హైదరాబాద్
కృష్ణ - చార్మినార్ హైదరాబాద్
లిబర్టీ - హైదరాబాద్
కల్పన - కవాడిగూడ హైదరాబాద్
రోజూ 3 ఆటలు 3-15, 6-15, 9-30
తీరందాజ్ - సుల్తాన్‌బజార్
శ్రీ సినీకార్ రిలీజ్

రిజర్వు బ్యాంకు డైరెక్టర్లతో ప్రధాని ఇందిర చర్చలు

న్యూఢిల్లీ, మార్చి 8 (పి టి ఐ)

ఆర్థిక పరిస్థితిపై ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ రిజర్వ్‌బ్యాంకు సెంట్రల్ బోర్డు డైరెక్టర్లతో నిన్న చర్చలు జరిపారు.

కేంద్రబడ్జెటు ప్రతిపాదనలు, ద్రవ్య విధానం ఈ చర్చలలో ప్రస్తావనకువచ్చినట్లు తెలుస్తున్నది. శ్రీమతి ఇందిరా గాంధీ పంటసేపు సమావేశంలో పాలుగొన్నారు.

ఇది మామూలు సమావేశమే. రిజర్వ్ బ్యాంకు వర్గాలవారు చెప్పారు.

రిజర్వ్‌బ్యాంకు బోర్డు, పారిశ్రామిక అభివృద్ధి బ్యాంకు డైరెక్టరీ బోర్డు సమావేశం కూడా నేడు జరిగింది. ఈ సమావేశానికి రిజర్వ్ బ్యాంకు గవర్నర్ శ్రీ ఎల్. కె ఝా అధ్యక్షత వహించారు

జపాన్ విలేకరులు నాగార్జునసాగర్ సందర్శన

నాగార్జునపురి, మార్చి 8

జపాన్ దేశపు పత్రికా ప్రతినిధులు నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఈ నెల 4వ తేదీన సందర్శించారు.

పారిశ్రామిక, వ్యవసాయ రంగాలలో దేశపునోభివృద్ధి సాధించడానికి భారత ప్రభుత్వపు ఆహ్వానాన్ని పురస్కరించుకొని వారు మన దేశానికి వచ్చారు

భారత ఇంజనీరు నిర్మించిన నాగార్జునసాగర్ ప్రాజెక్టు మహాభారతనిర్మాణ కార్యక్రమంలో ఒక భాగమని రాయని ఆ ప్రతినిధుల బృందం అభివర్ణించారు.

వారు నాగార్జునసాగర్ కాలువను, నాగార్జునకొండను సందర్శించారు

చార్మినార్ వద్ద సత్యాగ్రహం: 8 మంది అరెస్టు

హైదరాబాద్, మార్చి 8

నలుగురికంటే మించి గుమిగూడరాదన్న నిషేధాజ్ఞలను ధిక్కరించినందుకు చార్మినార్ వద్ద నిన్న ఎనిమిది మంది ప్రజాసమితి కార్యకర్తలను పోలీసులు అరెస్టుచేసారు. సత్యాగ్రహులు జై తెలంగాణా అని నినాదాలు చేస్తూ ఉండగా వారిని అరెస్టుచేసారు.

అచ్యుతమీనన్‌కు పోటీ పెట్టరాదని కాంగ్రెస్ నిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 8 (యు.ఎన్.ఐ)

కేరళ అసెంబ్లీకి పోటీ చేయనున్న ముఖ్యమంత్రి శ్రీ అచ్యుతమీనన్‌కు పోటీ పెట్టరాదని అధికార కాంగ్రెస్ నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

పార్లమెంటరీ బోర్డు ఈసారి సమావేశంలో ఆ నిర్ణయాన్ని ఆమోదించవచ్చని తెలుస్తున్నది.

'ప్రజాభిప్రాయాన్ని సేకరించే ప్రత్యేక రాష్ట్రం ఏర్పరచాలి'

తెలంగాణ ప్రజలు 'దానం' కోరడంలేదని నగరసభలో చెన్నారెడ్డి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, మార్చి 8

ఏదో కానుక గానో లేక ధర్మంగానో ప్రత్యేక రాష్ట్రం ఇమ్మని తెలంగాణ ప్రజలు కోరడంలేదనీ, ప్రజాభిప్రాయం సేకరించి ప్రజాభిమత మేమిటో నిర్ధారించుకోవాలనే తెలంగాణ ప్రజలు కోరుతున్నారని ప్రజాసమితి అధ్యక్షుడు డాక్టర్ చెన్నారెడ్డి అన్నారు.

తెలంగాణ మృతవీరుల స్మారక చిహ్నం ఏర్పాటుపట్ల ప్రభుత్వమూ, పోలీసులూ ప్రదర్శించిన వైఖరికి నిరసన ప్రకటించే నిమిత్తం తెలంగాణ ప్రజాసమితి నగరశాఖ అధ్వర్యాన నేటి సాయంత్రం ఇక్కడి వివేకవర్ధినీ కళాశాల ఆవరణలో జరిగిన సభలో ప్రసంగిస్తూ ఆయన పైవిధంగా అన్నారు.

ఆ సభకు శ్రీ బి. రామదేవ్ అధ్యక్షత వహించారు

ఒక్కసారిలోల్పోయే పరిస్థితి వచ్చినా, శాంతియుతంగానే తెలంగాణ ప్రజలు పోరాటం కొనసాగిస్తారనీ, ప్రభుత్వం కనక నిష్పాక్షిక విధానాన్ని అనుసరిస్తే ప్రజలుకూడా తగువిధంగానే వ్యవహరించవలసివస్తుందని డాక్టర్ చెన్నారెడ్డి అన్నారు.

ప్రభుత్వ నిర్బంధ విధానం చివరకు ప్రత్యేక రాష్ట్రానికే దారితీసుంది. తెలంగాణ ప్రజలకు ఆంధ్రులపట్ల ద్వేషభావం లేదు. ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి ఆంధ్రులకు ప్రధాన శత్రువు. తెలంగాణ ప్రజలే ఆంధ్రులకు మిత్రులని చెన్నారెడ్డి అన్నారు

ప్రజాస్వామిక వ్యవస్థలో ప్రజాభిమతాన్నే అనుసరించాలని శ్రీ మూకల రామచంద్రారెడ్డి అన్నారు.

తెలంగాణ ప్రజాసమితిలో తాను లేనప్పటికీ సమితి విధానాలపట కార్యక్రమాలపట్ల తమ కెట్టి అభ్యంతరం లేదని శ్రీ రామచంద్రారెడ్డి అన్నారు.

ఈ సంవత్సరం ఆఖరులోగా తెలంగాణ సమస్య పరిష్కారం కాకపోతే, అయితే కొద్దిమంది కూర్చుని నిర్ణయించే బదులు ప్రజాభిప్రాయ సేకరణద్వారా ప్రజలే తమ భవితవ్యాన్ని నిర్ణయించుకొనే అవకాశం కల్పించడం మంచిదని తెలంగాణ ఐక్యసంఘటన అధ్యక్షుడు శ్రీ బి. బి. రాజు ప్రసంగిస్తూ చెప్పారు.

రక్తపాతం అనివార్యమై నగర వీధులలో రక్తమే ప్రవహిస్తే ఆనాటితో ఇక మన దేశంలో ప్రజాస్వామిక వ్యవస్థకు చరమాంకం పలికినట్లేనని. ప్రజాస్వామిక వ్యవస్థ కూలిపోవాలనీ. రక్తపాతం జరగాలనే శ్రీ బ్రహ్మానందరెడ్డి కోరుకుంటున్నారనీ శ్రీ బి. బి. రాజు విమర్శించారు.

ప్రత్యేక రాష్ట్రంకోరే హక్కు ప్రజలకున్నది అయితే ఆశయసాధనకు అనుసరించవలసిన మార్గం చాలా ముఖ్యమైనదని అయన చెప్పారు

ఆంధ్రప్రదేశ్ ఏర్పాటుకు శ్రీ బ్రహ్మానందరెడ్డి ఏమీ త్యాగం చేయలేదు. దానికోసం త్యాగం చేసినది తెలంగాణ ప్రజలే కొన్ని నెలల క్రితమే ముఖ్యమంత్రి పదవిలోవుండి బ్రహ్మానందరెడ్డి వైదొలగి ఉంటే సమస్య పరిష్కారమై ఉండేది ఇప్పుడు ఆయన మరు వైదొలగినట్లు చేస్తేనే సమస్య పరిష్కారమవుతుందని ఆయన అన్నారు

ప్రజాస్వామిక పద్ధతిలో సమస్యను పరిష్కరించుకోవాలే, పీఠములలోనే ఆ సమస్య పరిష్కారమవుతుందనీ. ఆపరిస్థితి రాకూడదనే దేవుణ్ణి మొక్కుకుంటున్నానని శ్రీ రాజు చెప్పారు.

తెలంగాణ ప్రజలకు మేలు చేకూరుతుందనుకుంటే శాసనసభ సభ్యత్వానికి కూడా రాజీనామా చేయగలనని శ్రీ రాజు చెప్పారు

తమపై క్రమశిక్షణ చర్య తీసుకోవాలనే ఎ. పి. సి. సి. నిర్ణయానికి డాక్టర్ చెన్నారెడ్డి ప్రభృతులు ఎవరూ పైపు ప్రాముఖ్యం ఇవ్వలేదు.

లాఠీచార్జి

ఆసరికు బాజారు తెరిగి పెరుతూ తిమపై లాఠీచార్జు రుష్యగా పోలీసులు లాఠీచార్జు జరిపారు.

ప్రజాసమితి నాయకులు జోక్యం చేసుకుని ప్రజలను సంపివేసారు.

దక్షిణ బస్సులో నక్సలైట్ల ప్రవేశం

జగదల్‌పూర్, మార్చి 8 (పి.టి.ఐ)

దక్షిణ బస్సులో కొంటా, భోపాలపట్నం అడవులనుండా ఆంధ్రప్రదేశ్ ఒరిస్సాల నుండి నక్సలైట్లు ప్రవేశించకుండా నిరోధించడానికి సరిహద్దు వెంటకట్టుదిట్టమైనఏర్పాట్లను చేస్తున్నారు

రథాత్
ప్రతి రోజూ ఉదయం 10-30 గం
పెదక్కయ్య
(కొత్తప్రింటు)
తా. హరినాథ్, చంద్రమోహన్, సుమ్మడి, కృష్ణకుమారి, వాణిశ్రీ, విజయలలిత.
రేటు: రూ: 0-50, 0-80, 1-10, 1-50

అప్సర - లాల్‌దర్వాజ
మార్చి 9, 10, 11, 12 తేదీలు
రోజూ ఉ: 11.30 ఆట
"పూజాఫలం"
వాగేశ్వరరావు, జమున, సావిత్రి, జగ్గయ్య, సుమ్మడి.

దీపక్ - హైదరాబాద్
మార్చి 9 10, 11, 12 తేదీలు
రోజూ ఉ: 11-00 గంటల ఆట
నిర్దోషి
ఎన్. టి. రామారావు. సావిత్రి.

రాజేశ్వర్ - సికింద్రాబాద్
నేడే చూడండి
ఉదయం 11.00 ఆట
పల్నాటి యుద్ధం
తా ఎన్. టి. రామారావు. సుమ్మడి
హరనాథ్, భానుమతి. జమున, వాసంతి

చిత్రాణి - (రాణిగంజ్)
రోజు ఉ: 10-30 ఆట
అనుభవించురాజా అనుభవించు
వగేష్ (ద్విపాత్రాభినయం)
రేటు: 0-50, 1-00, 1-40, 2-00

నేడే చూడండి నేడే చూడండి
పద్మనాభం సమర్పించు రేఖా అండ్ మురళీవారి
కథానాయిక మొల్ల
నిర్మాత బి. పురుషోత్తం దర్శకత్వం: పద్మనాభం

దీపక్ - హైదరాబాద్ రీగల్ - ఖైరతాబాద్ అంజలి - సికింద్రాబాద్
రామా - పరేంగల్ శ్రీనివాస్ - ఖమ్మం
రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30

మార్చి 12వ తేదీ ఉదయం 11-00 గంటల ఆటతో ప్రారంభం
"విధివిలాసం"

కృష్ణ, విజయనిర్మల, విజయలలిత, నాగభూషణం, రేలంగి, నాగయ్య, సూర్యకాంతం, జేవి
నిర్మాత దర్శకత్వం: సంగీతం:
సి. వి. వి. ఆర్. ప్రసాద్ చాణక్య వేణు
బసంత్ హైదరాబాద్ రీగల్ ఖైరతాబాద్ చిత్రాణి సికింద్రాబాద్
ఆదివారం నుండి రోజూ: 4 ఆటలు: ఉ 11-00, 2-30, 6-30, 9-30
శ్రీనివాస పిక్చర్ ప్యాలెస్ - వరంగల్
బి మరిదేశ్వరరావు అండ్ కంపెనీ రిలీజ్

4 వ సంయుక్త వారం



రాజేశ్వర్ సికింద్రాబాద్, వెంకటేశ్ ఎయిర్‌కండిషన్డ్ వారాయణగూడ హైదరాబాద్
రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30
శ్రీదుర్గాకళామందిర్ - వరంగల్ అంబేపిక్చర్స్ ప్యాలెస్ - ఖమ్మం
అశోక్ - నిజామాబాద్

నేడే చూడండి నేడే చూడండి
ఉదయ భాస్కర్ పిక్చర్స్
"యమలోకపు గూఢచారి"

ఊర్వశి బహుమతి హీరోయిన్ శారద, కృష్ణకుమారి, రేలంగి, జగ్గయ్య, విజయలలిత, రేలంగి, జ్యోతిలక్ష్మి, బాబు, సూర్యకాంతం హరనాథ్, అల్లు రామలింగయ్య, ఛాయాదేవి సులేఖ
ప్రభాత్ లత అప్సర అలంకార్
పద్మరాజ్ హైదరాబాద్ లాల్‌దర్వాజ సికింద్రాబాద్
లత సినిమాలోరు 1-50 తరగతిలో స్త్రీలకు ప్రత్యేక వసతి
రోజూ 3 ఆటలు: 2-30, 6-30, 9-30
మరియు
పిక్చర్‌ప్యాలెస్ నిజామాబాద్ రాజరాజేశ్వరి వరంగల్ ప్రభాత్ ఖమ్మం
ఉదయశ్రీ రిలీజ్

నేడే చూడండి!
ఎన్ ముఖర్జీ వారి
సంబంధ్

దేవ్‌ముఖర్జి, అంజన (కొత్తతార) ప్రదీప్‌కుమార్, అభిభట్టాచార్య
ఉల్లాస్, నానాపాల్‌సికర్
రాయల్ - హైదరాబాద్
కృష్ణ - చార్మినార్ హైదరాబాద్
లిబర్టీ - హైదరాబాద్
కల్పన - కవాడిగూడ హైదరాబాద్
రోజూ 3 ఆటలు 3-15, 6-15, 9-30
తీరందాజ్ - సుల్తాన్‌బజార్
శ్రీ సినీకార్ రిలీజ్

ప్రత్యేక రాష్ట్రసాధనకై కొత్త పార్టీ ఏర్పాటుకు పోటీ ప్రజాసమితి నిర్ణయం

హైదరాబాద్, మార్చి 8 (యు.ఎన్.ఐ)

ప్రత్యేక తెలంగాణా రాష్ట్రంకోసం పోరాడేందుకు ఒక క్రొత్తపార్టీని నిర్మించే నిమిత్తం యువజనులకు ఒక శిక్షణా శిబిరం నిర్వహించాలని శ్రీ ఎం. శ్రీధర్ రెడ్డి నాయకత్వాన ఉన్న తెలంగాణా ప్రజాసమితి నిర్ణయించింది.

నేడిక్కడ ప్రారంభమైన పోటీ ప్రజాసమితి సదస్సులో ఈ మేరకు ఒక తీర్మానం ఆమోదించారు.

వంచనను, విధ్వంసానికి దారితీస్తున్న రాజకీయాలకు విరుద్ధంగా వివేచనతో కూడిన రాజకీయాలను, ఆశయ ప్రాముఖ్యాన్ని, అనుసరించవలసిన ఎత్తుగడను ఆశక్తి కార్యక్రమంలో పొందుపరచారు.

ఈ సదస్సుకు తెలంగాణాలోని మొత్తం 9 జిల్లాలనుండి ప్రతినిధులు హాజరయ్యారు వచ్చే ఆరు నెలల కాలంలో తెలంగాణాలోని 101 అసెంబ్లీ నియోజకవర్గాలలోను, (14 పార్లమెంటు నియోజకవర్గాలు కూడా ఇందులో ఉన్నాయి) ఒకదాని తరువాత ఒకటిగా సదస్సులు జరపాలని నేడు ప్రారంభమైన సదస్సులో నిర్ణయించుకొన్నారు

పశ్చిమ ప్రత్యేక రాష్ట్రం మినహా మరెవరీ ప్రజలకు ఆగ్రహకారణమైనప్పటికీ ఈ సదస్సులో పరిశుద్ధపరిచారు

శ్రీ శ్రీధర్ రెడ్డిని ఈ సదస్సు తిరిగి ప్రజాసమితి అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులు, ప్రధాన కార్యదర్శులు ఆయన ఈ సదస్సు అధికారం ఇచ్చారు.

బ్రహ్మానందరెడ్డి చర్చలు

(1వ పేజీ తరువాయి)

ప్రముఖులు శ్రీ జగజీవన్‌రామ్‌తో సంప్రతించనున్నారు ముఖ్యమంత్రి హఠాత్తుగా ఢిల్లీ వెళ్ళవలసిరావడం స్థానిక రాజకీయవర్గాలలో ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది ఈ నెలలోగా రాష్ట్ర శాసనసభనుండి రాజ్యసభకు ఎన్నుకోవలసిన స్థానాలకు నిలబెట్టవలసిన కాంగ్రెస్ అభ్యర్థులను ఎంపిక చేయడంలో కొన్ని ఇబ్బందులు ఉత్పన్నమయినట్లు తెలుస్తున్నది. ఆంధ్రప్రదేశ్ నుండి వచ్చే నెలలో ఆరుగురు రాజ్యసభ సభ్యులు రిటైరవుతున్నారు. వారిలో ఐదుగురు కాంగ్రెసువారు కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డుకు ఈ సంబంధంగా కొన్ని పేరులను పంపవలసిన అభ్యర్థులను నిర్ణయించడానికి ప్రదేశ్ ఎన్నికల కమిటీ సమావేశం కాకముందే రాష్ట్ర విధానసభ సభ్యులలోతీవ్రప్రచారం ప్రారంభమైనది. రాజ్యసభ సభ్యత్వంనుండి రిటైరవుతున్న శ్రీ డి. సంజీవయ్య కేంద్రమంత్రిగా నియమించబడ్డారు. ఆయన తిరిగి ఎన్నికకు అవకాశం ఏర్పడుతున్నది. ముఖ్యమంత్రి వెళ్ళిన సమాచారంలో శ్రీ సంజీవయ్యకూడా ఢిల్లీ వెళ్ళారు

ఎ. ఐ. సి. సి. ఉపాధ్యక్షులలో ఒకరైన శ్రీ అడిగర్ రామారెడ్డికి కూడా రాజ్యసభ సభ్యత్వకాలం పొడిగించబడ్డది. ఆయన, నల్గొండ జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ దర్మారెడ్డి మాజీ మంత్రి శ్రీ వెనిగళ్ళ సత్యనారాయణ, శ్రీ నారాయణరెడ్డి రాజ్యసభ సభ్యత్వాన్ని ఆశించుతున్నారు.

రెవెన్యూ మంత్రికి దుబ్బాక టీచర్ల వినతిపత్రం సమర్పణ

మెదక్, మార్చి 8

దుబ్బాక సమితి రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ప్రతి నిధులు రెవెన్యూ మంత్రి శ్రీ తిమ్మారెడ్డికి మెమొరాండం సమర్పించారు

కోతారి స్కేళ్ళను అమలు పరిచి ఉపాధ్యాయుల ఆర్థిక పరిస్థితిని మెరుగు పరుచాలనీ, దుబ్బాక బాక్‌లోని ఎలిమెంటరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు ప్రమోషన్‌లు ఇచ్చుటకై పోస్టులను అప్ గ్రేడ్ చేయాలనీ, తదితర కోర్కెలతో కూడిన విజ్ఞాపన పత్రాన్ని అంద చేసారు.

సి.పి.డబ్ల్యుడి హైదరాబాద్

కి రీ- జేంపేట ఎస్. హెచ్.లో కొత్త టెర్మినల్ భవన నిర్మాణం మెయిన్ బిల్డింగ్ వెనుక వైపు లెవెలింగ్ మరియు డ్రెస్సింగ్ పనులకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, హైదరాబాద్ సెంట్రల్ డివిజన్ నెం. II, సెంట్రల్ పి.డబ్ల్యు.డి. నెం: 1-10-17, అశోక్ నగర్ హైదరాబాద్-20కి 18-3-70 తేదీ వరకు సీలు టెండర్లు ఆహ్వానించబడినవి రు: 33,193/- టెండర్ ఫారం ఖరీదు. రు:5/- ఇతరి వివరాలకు 4-3-70 తేదీ ఇండియన్ గ్రేడ్ జర్నల్ చూడండి:

davp-635(1567)/69.

తంతి తపాలాశాఖ

ఖమ్మంమెట్‌లో హెచ్. పి. డి. మరియు పి ఎమ్.టి. క్వార్టర్ల నిర్మించుటకు టెండర్లు స్వీకరించి తిరిచే తేదీని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సివిల్ డివిజన్ (పిఆండ్‌టి) బర్కత్‌పుర, హైదరాబాద్ -27 వారు 18-3-70 తేదీ సాయంత్రం 3-00 గంటలకు మరియు 3.30 వరకు బాడిగించారు.

అంచనా ఖరీదు రు 2, 71, 260/- డరావుతు: 6782/- 2 హైదరాబాద్‌లో స్టాఫ్‌క్వార్టర్ల నిర్మించుట (టైప్ I 4, టైప్ II 4

టెండర్ షెడ్యూల్ ఖరీదు 1వ అంశానికి రు. 15/- రెండవ అంశానికి రు 5/-

జాబితాలో చేరినట్లు రూడిపరచి. ఇన్ కంటాక్ట్ క్లియరెన్ సర్టిఫికెట్ పంపి 16-3-70 తేదీ వరకు టెండర్ డాక్యుమెంట్లు కొనవచ్చును.

ఇతరనిబంధనలు మామూలే

davp 710(795)/69

సెం I- ఇ ఎమ్ ఇ సెంటర్ సికిందరాబాద్

గ్రేడ్ II సినిమా ఆపరేటర్ పదవికి షెడ్యూల్డులకులాల వారినుండి దరఖాస్తులు కోరుచున్నారు జీతం రు 110-3-131-4-143-ఇబి-4-155

విద్యాయోగ్యతలు: (I) మెట్రిక్యులేషన్ లేదా సమానమైనపరీక్ష (II) సినిమా ఆపరేటర్ సర్టిఫికెట్/రాష్ట్ర ప్రభుత్వం ఏ అధికారిచే యిచ్చిన లైసెన్సు కలిగి వుండవలెను (III) లైసెన్సుకలిగిన సినిమా లేదా అదే విధమైన సౌకర్యంలో ఒక సంవత్సరం అనుభవం, వయస్సు 18 నుండి 30 సంవత్సరాలు షెడ్యూల్డులకులాల అభ్యర్థులు దరఖాస్తుల్లో పుట్టిన తేది యోగ్యతలు మొదలగు వివరాలు పేర్కొంటూ దరఖాస్తులు కమాండెంట్ నెం 1 ఇఎమ్ఇ సెంటర్, తిరుమలగిరి పోను సికిందరాబాద్ కు 30-3-1970 తేదీ వరకు అందజేయ వలెను

davp 683(1005)/69

మినిస్ట్రీ ఆఫ్ ఫుడ్, ఎగ్రికల్చర్, కమ్యూనిటీడెవలప్‌మెంట్ అండ్ కోఆపరేషన్ న్యూఢిల్లీ

దిగువ తెల్పిన ప్రకారం, చీఫ్ డైరెక్టర్ ఆఫ్ పరేచేజ్, మినిస్ట్రీ ఆఫ్‌ఫుడ్ ఎగ్రికల్చర్, కమ్యూనిటీడెవలప్‌మెంట్ అండ్ కోఆపరేషన్ (ఆహారశాఖ) ఆర్మీ పర్చేజ్ ఆర్గనైజేషన్, న్యూఢిల్లీ వారు టెండర్లు కోరుచున్నారు

1 టెండర్ నోటీస్ నెం 20/1/70-పి.యు ఆర్. III- ఎ ఎస్.పి. స్పెసిఫికేషన్ నెం: 45కు ఖాయపరచునట్టి 23,275 టన్నుల శనగపప్పు సరఫరా స్టోర్స్ సరఫరా 18-4-70 వరకు పూర్తి చేయవలెను టెండరు తీసుకొనే తేది: 18-3-70 ఉదయం 9-00 గంటలు.

2. టెండర్ నోటీస్ నెం: 25/2/7-0 పి.యు.ఆర్. III. ఎ.ఎస్.పి. స్పెసిఫికేషన్ నెం: 45కు ఖాయపరుచునట్టి 20 టన్నుల శనగపప్పు సరఫరా స్టోర్స్ సరఫరా 30-4-70 వరకు పూర్తి చేయవలెను టెండరుతీసుకొనే తేది 30-3-70 ఉదయం 9-00గంటలు టెండరుఫారాల ఖరీదు రూ 6/- (వాపసు యివ్వరు). మరిదు మునియార్డర్ ద్వారా చెల్లించవలెను ఇతర వివరాలకు 11-3-70 తేదీ ఇండియన్ గ్రేడ్ జర్నల్ చూడండి.

DAVP-337 (199) 69.

మానవపాడు సమితి రైతులకు సెంట్రల్ బ్యాంక్ రుణసహాయం

(ఆంధ్రభూమి విలేఖరి)

కర్నూలు, మార్చి 8

వ్యవసాయాభివృద్ధి పథకాలకు సహాయ పడేందుకు సెంట్రల్ బ్యాంకు కర్నూలుశాఖ మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన మానవపాడు సమితి ప్రాంతంలోను, కర్నూలు, శ్రీశైలం సమితి ప్రాంతాలలోని కొన్ని గ్రామాలలో ఎలెక్ట్రిక్ మోటారు, పంపుసెట్లుకొనుగోలుకై ఒక్కొక్క రైతుకు మూడు వేల రూపాయల రుణముఇవ్వదలచినట్లు దీనికోసం ఇప్పటివరకు దాదాపు వారికి సూటికీస్థాయిగా దరఖాస్తులు అందాయని బ్యాంకు ఏజెంటు శ్రీ ఎ. కృష్ణమోహన్ తెలియజేసినారు

బ్యాంకువారు నియమించిన అగ్రికల్చరు ఆఫీసరు శ్రీ యమ్. ఎ. మజీద్ పై సమితి ప్రాంతాలలో పర్యటించి రైతులకు వారి వారి భూములను ఎలా అభివృద్ధి చేసుకోవాలో తగు సలహాలు ఇస్తున్నారు

ప్రస్తుతము ఈ బ్యాంకు వారు స్కూటరు రిక్షాలకు రుణాలు నిలుపుచేసి, వ్యవసాయాభివృద్ధి పనికి రాల్సిన కోసమే ఎక్కువ శ్రద్ధ చూపుతున్నారని శ్రీ రాధాకృష్ణన్ వివరించారు.

పాడిపరిశ్రమబోర్డులో ప్రాతినిధ్యానికై యాదవుల విజ్ఞప్తి

ముఖ్యమంత్రికి మెమొరాండం సమర్పణ

హైదరాబాదు, మార్చి 8

పశుపోషణ, పాడిపరిశ్రమల బోర్డులో తెలంగాణాప్రాంతానికి చెందిన యాదవులకు తగినంత ప్రాతినిధ్యం కల్పించాలనీ, వారు నిర్వహిస్తున్న సహకార సంఘాలకు ప్రభుత్వం ఆర్థికంగా తోడ్పడేటట్లు చూడాలని కోరుతూ తెలంగాణా యాదవమహాసభ ప్రతినిధి వర్గం రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డికి ఈనెల 5న ఒక విజ్ఞాపనపత్రం సమర్పించింది.

ఈ ప్రాంతంలోని యాదవులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు సమస్యలను వివరించి వారి పరిస్థితి మెరుగుపర్చడానికి సత్వర చర్యలు చైకొనాలని ప్రభుత్వంవారికి విజ్ఞప్తి చేసింది.

రాష్ట్రంలో 55 లక్షల జనాభా కలిగియున్న యాదవులు వెనుకపడి వున్నారనీ వారిలో అక్షరాస్యుల సంఖ్య 5 శాతానికి మించివుండదనీ, ఉన్నతవిద్య పూర్తి చేసినవారి సంఖ్య బహుస్వల్పమనీ, తెలంగాణా జిల్లాలలోనే వీరి జనాభా పాతిక లక్షలకు మించి వుంటుందనీ, ప్రభుత్వోద్యోగులలో ఉన్నవారి సంఖ్య నామమాత్రమైనదనీ వారుముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. యాదవులలో పన్నుమంది రైతులు కూలీలుగాను ఇతర కూలీలుగాను జీవయాత్ర చేసున్నారనీ, మూడుశాతం మంది ఇతరవ్యవసాయేతర పనులు చేస్తున్నారని పేర్కొన్నారు.

బంజర్ల పంపిణీవల్ల గొర్రెలకాపర్లు వృత్తిపడపోయే ప్రమాదం పేర్కొడిందన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేసారు. బంజర్లను పూర్తిగా పంపిణీ చేస్తే వీరికి విపరీతమైన నష్టం వాటిల్లడమే కాక పశ్చిమ భూములు కొరవడుతాయనీ దీని వల్ల పశువుల బీడులు అనేవి వుండవని వారు తెలిపారు.

పాడికేంద్రాలనిర్వహణలో పెద్దభూస్వాములు అవలంభిస్తున్న అనుచిత పద్ధతులను వాటివల్ల ఎదురవుతున్న సమస్యలను పేర్కొన్నారు.

మెమొరాండంలో తెలిపిన అంశాలను సానుభూతితో పరిశీలించి తెలంగాణా ప్రాంతానికి చెందిన యాదవులకు ప్రయోజనం చేకూరేటట్లు చూస్తానని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి తనను కలుసుకున్న ప్రతినిధి వర్గానికి హామీ ఇచ్చారు.

ముఖ్యమంత్రిని కలుసుకొన్న ఈప్రతినిధి వర్గంలో శ్రీయుతులు కె. వెంకటేశ్వరరావు, సి. వెంకటేశ్వరరావు ప్రభృతులు కలరు.

నగరంలో కాపుసారా దుకాణాల ఎత్తివేతకై ప్రభుత్వానికి విజ్ఞప్తి

నవయువక సేవా సంఘం తీర్మానం

హైదరాబాదు, మార్చి 8

రిసాలా అబ్దుల్లా, బసంత్ గిరి బాగ్ నవయువక సంఘం స్వస్వభ్య సమావేశం ఇటీవల మహారాజ్ గంజ్ ఆర్యసమాజ్ ఆఫీసుఆవరణలో జరిగింది.

సారా, కల్లు దుకాణాలవల్ల యువకుల్లో అధిక సంఖ్యాకులు త్రాగుబోతులవుతున్నందువల్ల ఆయా ప్రాంతాలలో వున్న కల్లుదుకాణాలను తొలగించవల్సిందిగా ఎన్నిమారులు అబ్కారీ అధికారులదృష్టికి తెచ్చినను ఫలితం లేనందుకు తీవ్రవిరసన ప్రకటించారు.

గాంధీ శతజయంతి సంవత్సరంలో ఇలాంటిదుకాణాలసమ్మేళనం చిచ్చుపోవడం దురదృష్టకరం అని ఉస్మాన్ ఖాన్ కార్మిక నాయకుడు శ్రీ ఎస్ కిష్టప్ప అన్నారు

ఈ విషయంలో ప్రభుత్వం తగిన చర్యలు చైకొనాలని తీర్మానం లో విజ్ఞప్తి చేసారు.

గౌటిమాలాలో అమెరికన్ ఉద్యోగి అపహరణ

గౌటిమాలాసిటీ, మార్చి 8 (రాయిటర్)

గౌటిమాలాలోనిఅమెరికా దౌత్యోద్యోగిని కొంతమంది గెరిల్లాలు మొన్న రాత్రి ఎక్కడికో బలవంతంగా తీసుకు వెళ్ళారు.

నిర్బంధంలోఉన్న నలుగురు గెరిల్లాలను 48 గంటలలోగా విడుదల చేయకపోతే సియుడాడ్ హోలీఅనే అమెరికన్ దౌత్యోద్యోగిని కాల్చి వేస్తామని గెరిల్లాలు ప్రకటించారు.

కోటా కార్మాగారంలో కొత్తసూక్ష్మ యంత్రం పరికరాల ఉత్పత్తి

న్యూఢిల్లీ, మార్చి 8

రాజస్థాన్‌లోని కోటాలో ఏర్పాటైన సూక్ష్మయంత్ర పరికరాల కర్మాగారంలో మరికొన్ని రకాల పరికరాల తయారీకి అవకాశం కల్పించేందుకు పరిశోధన ఒప్పందంపై ఇక్కడ సంతకాలు జరిగాయి. కేంద్రప్రభుత్వం తరఫున వాణిజ్యాభివృద్ధి దేశీయ వాణిజ్యం. సంపదీ వ్యవహారాల శాఖలో కార్యదర్శి శ్రీ స్వామినాథన్ సమక్షంలో కేంద్ర పరిశ్రమల ఉపమంత్రి శ్రీ ఎస్. ఏ. బతేస్ సంతకాలు చేసారు.

మహితా పురంలో హరిజన దినోత్సవం

మెటుపల్లి, మార్చి 8

మెటుపల్లి తాలూకా మహితాపురం గ్రామంలో ఇటీవల హరిజన దినోత్సవం జరిపారు. గ్రామస్థులు, హరిజనులు, పాఠశాల విద్యార్థులు కలిసి గ్రామంలో ఊరేగింపు జరిపారు.

ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి సమితి అధ్యక్షుడు శ్రీ వి వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు.

ప్రతి హరిజన బాలబాలికలు పాఠశాలకుపోయి విద్యనభ్యసించవలసిందిగా కోరుతూ హరిజనాభివృద్ధిని గురించి శ్రీ వెంకటేశ్వరరావు ప్రసంగించారు.

హరిజన బాలబాలికల ఆటలపోటీలు నిర్వహించి విజేతలకు శ్రీ వెంకటేశ్వరరావు బహుమతులు పంచిపెట్టారు.

యువజన సంఘసభ్యుడు శ్రీ గంగారామ్ వందన సమర్పణ చేసారు.

ఆకాశవాణి

మంగళవారం 10-3-1970

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోహెర్జ్)
62.50 మీ (4800 కిలోహెర్జ్)
ఉ॥ 6-25 నుండి 7-45 వరకు
42.02 మీ (7140 కిలోహెర్జ్)
ఉ॥ 8-00 నుండి 9-00 వరకు
30.86 మీ (9270కిలోహెర్జ్)
మ॥ 12-30 నుండి 4-00 వరకు
62-50 మీ (4800 కిలోహెర్జ్)
సా॥ 5-55 నుండి రా॥ 10-35 వరకు

ఉ॥ 6-25 వందేమాతరం 6-30 భక్తి రంజని 7-00 తెలుగులో వార్తలు 7-15 విజయవాడపలె 7-45 సంకీర్తనం 8-00 హిందీలో వార్తలు 8-15 ఆంగ్లములో వార్తలు 8-30 విజయవాడపలె 9-30 వాతావరణసూచన, ప్రసారి సమాప్తి.

మ॥ 11-45 ఉన్నత పాఠశాలలకు 12-05 ప్రసారి సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 పనితావాణి 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 చిత్రసీమ 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన, లలిత సంగీతం, 2-10 ఉన్నత పాఠశాలలకు 2-30 ప్రసారి సమాప్తి.

సా॥ 5-55 ప్రసారి విశేషాలు 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 ఊరూలో వార్తలు (హైదరాబాద్ కడపలు మాత్రమే) 6-25 వ్యవసాయదారులకు వార్తా ప్రసారం 6-30 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7-00 తెలుగులో వార్తలు 7-15 పద్యపఠనం 7-30 లలితసంగీతం 7-45 వార్తావాహిని 8-00మీరుకోరినపాటలు 8-30 లయవిన్యాసం 8-45 ఎ. మృణాలిని 8-45 హిందీలో వార్తలు కడప, విశాఖపట్టణాలు మాత్రమే 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 విజయవాడపలె 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 జనగణమన, ప్రసారి సమాప్తి.

కడప

333.3 మీ (900 కిలోహెర్జ్)
సా॥ 5-55 నుండి రా॥ 10-35 వరకు
శనివారములు మాత్రము
సా॥ 5-55 నుండి రా॥ 11 05 వరకు

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోహెర్జ్)
సా॥ 5-55 నుండి రా॥ 10-35 వరకు

హైదరాబాదు-బి

217.4 మీ (1380 కిలోహెర్జ్)
ఉ॥ 6-30వందేమాతరం, 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 సుగమసంగీతం 7-00 హిందూస్తానీ సంగీతం 7-30 ప్రసారి సమాప్తి.
మ॥ 2-00 హిందుస్తానీసంగీతం 2-10 ఊరూలోవార్తలు 2 20 హిందూస్తానీ సంగీతం 2-30 శ్రీలక్ష్మీకార్యక్రమము 3-00 ప్రసారి సమాప్తి
రా॥ 8-00 ప్రసంగము (హిందీ) 8-15 రేడియో వార్తాప్రసారం 8-25 హిందుస్తానీ సంగీతం 8-35 పార్లమెంటులో నేడు 8-45 హిందీలో వార్తలు 9-00 చిత్రపటీ పే 9-15 ఊరూలో వార్తలు 9-30 ఊరూలో కార్యక్రమము 10-00 హిందూస్తానీ సంగీతం 10-30 జనగణమన, ప్రసారి సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోహెర్జ్)
ఉ॥ 6-00 వందేమాతరం, శుభోదయం ప్రసారి విశేషాలు 6-10 భక్తి రంజని 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 మూకాభినయ 6-50 బాలల పనులు 7-00 తెలుగులో వార్తలు 7-15 కె సుబ్రహ్మణ్యం: వయోలిన్ 7-45 సంగీతశిక్షణ (జానియర్లకు) 8-00 హిందీలో వార్తలు 8-15 ఆంగ్లములో వార్తలు 8-30 పుదుక్కోటై ఆర్. కృష్ణమూర్తి వీణ 9-30 ప్రసారి సమాప్తి.
మ॥ 11-45 ఉన్నత పాఠశాలలకు 12 05 ప్రసారి సమాప్తి.
12-30 కార్మికుల కార్యక్రమము 1-00 పనితావాణి 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 పనిడిపంటలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన 2-01 విరామసంగీతం 2-10 ఉన్నత పాఠశాలలకు 2-30 ప్రసారి సమాప్తి.
సా॥ 5-30 కె.సుబ్రహ్మణ్యం:వయోలిన్ 5-55 స్థానికప్రకటనలు 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 పురాణ కాలక్షేపం 6-25 వ్యవసాయదారులకు వార్తా ప్రసారం6-30 కల్పలతి 7-00 తెలుగులో వార్తలు 7-15 పంటసీమలు గ్రామీణ రేడియోగోష్ఠి 7-45 రేడియో వార్తా వాహిని8-15 రేడియో వార్తాప్రసారం 8 25 గానసుధ8-45 హిందీలోవార్తాలు 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఎమ్. ఎమ్. బాల సుబ్రహ్మణ్యం శర్మ 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 జనగణమన, ప్రసారి సమాప్తి.

Printed by K. R. Pattabhiram B.A for the Proprietors of the Deccan Chronicle Press, 36, Sarojini Dew Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nanda Gopal, L.M.E.E., Editor: Gora Sastry

ఆందోళనలు, బంద్‌ల వల్ల తీవ్రంగా దెబ్బతింటున్న చలనచిత్ర పరిశ్రమ

మైసూర్, మహారాష్ట్ర, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలలో ఎదురౌతున్న సమస్యలు

బొంబాయి, మార్చి 8 (యుఎన్ఐ)

మైసూర్, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్‌లలో చలనచిత్రాలు, సినిమా థియేటరు సినిమా ప్రజాందోళనలవల్ల భారీ నష్టాన్ని అనుభవించుతుండటంవల్ల చలనచిత్ర పరిశ్రమవారు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఈ రాష్ట్రాలలో భాషా ఐక్యత, తగిలిన సమస్యలనే ఆందోళనలు కొనసాగుతుండటం వల్ల శాంతి భద్రతలకు భంగం వాటిల్లుతున్నది.

కేంద్ర ప్రభుత్వమూ రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చర్యలను తీసుకొని శాంతి భద్రతలను పరిరక్షించలేకపోతే చలనచిత్ర పరిశ్రమ తీవ్రంగా దెబ్బ తింటుందని బొంబాయిలోని ఫిల్మ్ వర్గాలు భావిస్తున్నాయి.

భారతీయ చలనచిత్ర నిర్మాతల సంఘం ప్రతినిధి ఒకరు ఈ రంగం ఎదుర్కొంటున్న ప్రస్తుత ఇబ్బందులను వివరిస్తూ, ఒకవైపు పన్నుల భారం అధికంగా ఉన్నదంటే మరొకవైపు బంద్‌లు ఆందోళనలు పరిహరించ వివాదాలు భాషావివాదాలు ఈ పరిశ్రమను దెబ్బ తీస్తున్నాయని తెలిపారు.

శివసేన బొంబాయిలో బంద్‌కు పిలుపు ఇచ్చినరోజు అన్ని సినిమా థియేటర్లను మూసివేయడంవల్ల సినిమా పరిశ్రమకు 3 లక్షల నష్టం కలిగిందని ప్రభుత్వానికి ఆరోజు వినోదపు పన్ను ఆదాయం తగ్గడంవల్ల మరొక మూడు లక్షల రూపాయల నష్టం కల్గిందని ఆ ప్రతినిధి పేర్కొన్నారు.

భారతదేశపు హాలీవుడ్ అని చెప్పదగిన బొంబాయిలో ఈ ఆందోళనవల్ల స్టూడియోలు మూసివేసినందున సల్లిన నష్టాన్ని అంచనా వేయడం కష్టమైన విషయమని, పూనా, సాంగ్లి, నాసిక్, కొల్హాపూర్, రత్నగిరి తదితర స్థలాలలో సినిమా హాల్‌లను మూసివేయడం వల్ల కల్గిన నష్టం లక్షలలో ఉంటుందని ఈ ప్రతినిధి సూచించారు.

మైసూర్, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్‌లో ఆందోళనల వల్ల ఫిల్మ్ పరిశ్రమకు కేవలం నష్టం కలుగడమే కాక సినిమా చిత్రాల నిర్మాణం సాహసంతో కూడిన వ్యాపారంగా మారినది. జాతీయ సమైక్యతను ప్రబోధించే చిత్రాలను తీసినప్పుడు అట్టి చిత్రాలు ఒక్కొక్కప్పుడు ఇట్టి ఆందోళనలకు రాష్ట్రాలలో ప్రజల కోపోద్రేకాలకు గురి అవుతున్నాయి. "ప్రేమ్ పూజారి" "గైడ్" అనే హిందీ చిత్రాలను నిర్మించినందున కలకత్తాలో నక్సలైట్లు జరుపుతున్న సినిమా హాళ్ళపై దాడి నేపథ్యంలో వాటికి నష్టం కలిగించారు. ఈ చిత్రాలను కలకత్తాలోని సినిమా థియేటరు యజమాని ఉపసంహరించినందున వాని నిర్మాతలకు, డిస్ట్రిబ్యూటర్లకు, ప్రదర్శకులకు చాలా నష్టం కల్గింది.

ధరలు పెంచాలని హోటళ్ళనిర్ణయం

యజమానులసంఘం ప్రకటన

హైదరాబాద్, మార్చి 8

హోటళ్ళలో తినుబండారాలు ఇతర పదార్థాల ధరలు పెంచాలనుకుంటున్నట్లు రాష్ట్ర హోటల్ యజమానుల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎన్. పుల్లయ్య నికింద రాబాద్ హోటల్ యజమానుల సంఘం అధ్యక్షుడు శ్రీ డి. మనోహర్‌లాల్ జారీచేసిన ప్రకటనలలో తెలియజేసారు.

గత కొన్నిసంవత్సరాలుగా నిత్యావసర వస్తువుల ధరలు, హోటళ్ళ నిర్వహణ వ్యయం, విద్యుచ్ఛక్తి నీటి సరఫరా చార్జీలు పెరిగాయి. పెరుగుతూ పోతున్నప్పటికీ ఇంతవరకు ధరలు పెంచకుండా ఓపికతో హోటళ్ళు నిర్వహిస్తూ వచ్చినామని, ఇక ఇప్పుడు ధరలు పెంచకపోతే హోటళ్ళు నడపడం సాధ్యంకాదు కాబట్టి పెంచవలసి వస్తున్నదనీ, ఈపరిస్థితులను గమనించి ఈధరల పెరుగుదలను ప్రజలు సానుభూతితో సహించాలని విజ్ఞప్తి చేస్తున్నామని ఈప్రకటనలలో అన్నారు.

గుడ్‌ఇయర్ టైర్ల సంస్థ సిబ్బందికి 20 శాతం బోనస్

కలకత్తా, మార్చి 8

గుడ్ ఇయర్ కెమికల్ ఇండియా ప్రధాన కార్యాలయం, ఫ్యాక్టరీ, జిల్లా శాఖలు డిపోలలో పనిచేయు ఉద్యోగులకు 1969 వ సంవత్సరం 20 శాతం బోనస్ యివ్వడానికి నిశ్చయించినట్లు గుడ్ ఇయర్ ఇండియా సంస్థ యాజమాన్యం ప్రకటించింది. ఈ సంస్థ ఉద్యోగులకు 20 శాతం బోనస్ లభించడం ఇది మూడవ పర్యాయం.

గుడ్ ఇయర్ టైర్ల సంస్థ టైర్ల ఉత్పత్తి పెంచడానికి ఒక విస్తృత కార్యక్రమం చేపట్టింది ఈ కార్యక్రమం అమలు పూర్తి అయిన తర్వాత పరిదాబాదు, బల్లాబ్‌గడ్‌లోని టైర్ల ఉత్పత్తి కేంద్రాలలో పెక్కు మందికి అదనపు ఉద్యోగావకాశాలు కల్పించడ మవుతుంది.

జమ్మూలో 6 వేల మీటర్ల లోతు చమురు బావి

న్యూఢిల్లీ, మార్చి 8 (పి. టి. ఐ)

ఈనెల 14వ తేదీన జమ్మూ సమీపంలో ఉన్న సురూన్సర్ వద్ద ఆసియాలోకెల్లా లోతైన చమురు బావి త్రవ్వకం ప్రారంభమవుతుంది

ఆ రోజుకు సాయంత్రం 4 గంటల 30 నిమిషాలకు జమ్మూ, కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ జి. ఎమ్. సాదిక్ త్రవ్వకం కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు.

ఈబావి సుమారు 6 వేల మీటర్ల లోతుకు లిగి ఉంటుంది జెఎమ్ డూడ్ సమీపంలోని 'మోహన్' గ్రామంవద్ద త్రవ్విన బావి లోతుకన్నా దీనిలోతు ఎక్కువ.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఈనెల 19వ తేదీన కాంబేఅఖూర్‌లోనిఅలియా జెట్‌లో మొదటి చమురుబావికి శంకుస్థాపనచేస్తారు.

స్వర్ణయశాస్త్రి విగ్రహ స్థాపనకు మద్రాసు ప్రభుత్వ తిరస్కృతి

మద్రాసు, మార్చి 8 (యు.ఎన్.ఐ)

స్వర్ణయ లాల్‌బహదూర్ శాస్త్రి విగ్రహం స్థాపించాలని కోయంబత్తూర్ మునినిపాలిటీ నేడిసిఅభ్యర్థనను మద్రాస్ ప్రభుత్వం త్రోసిపుచ్చినది. ప్రభుత్వ నిధులతో విగ్రహాలు స్థాపించరాదన్న నిర్ణయం ప్రకారం ఈ అభ్యర్థనను అంగీకరించడానికి మద్రాస్ ప్రభుత్వం నిరాకరించింది.

మాజీ ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురై విగ్రహాన్ని ప్రజల నిధులతో నిర్మించాలని స్థానిపాలనాశాఖ మంత్రి శ్రీ ఎం. ముత్తుస్వామి నేడు విధానసభలో ప్రకటించారు. మయూరాం మునిసిపాలిటీ అన్నాదురై విగ్రహం స్థాపించాలనుకొన్నప్పుడు కూడా ప్రభుత్వధనంతో కాకపోతే నిర్మించమన్నదని ప్రభుత్వం స్పష్టపరచినదని మంత్రి తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, అటవీశాఖ

సామిలు డివిజన్ జన్నారము

వేలము-ప్రకటన

ఈ దిగువ నుదహరింపబడిన కలప మరియు స్లీపర్లు అటవీశాఖాధికారి సామిలు డివిజన్ జన్నారము జిల్లా. ఆదిలాబాదు లేక వారిచే నియమితులైన మరి యే యితర అధికారిచేగాని తేది: 24-3-70 ఉదయము 11 గంటలకు మరియు ఆ యరుసటిరోజు (అవసరమైన) జన్నారము విక్రయ డిపోనందు బహిరంగముగా వేలము వేసి విక్రయించబడును.

డిపో పేరు	కలప వివరములు	సుమారు మన పరిమాణము	వివరములు
ప్రభుత్వ కలప డిపో జన్నారం జిల్లా: ఆదిలాబాదు.	1. టేకుదుంగలు 2 టేకు స్లీపర్లు 3. టేకు కిప్పర్లు	1,200 మనపు మీటర్లు 50 మనపు మీటర్లు 20 మనపు మీటర్లు	ఈ కలప లాట్లు వారిగా అమ్మబడును.

అమ్మకము షరతులు మరియు యితర వివరములకు అటవీ శాఖాధికారి సామిలు డివిజన్ జన్నారములకు అటవీ క్షేత్రాధికారి నిర్మలుడిపో జన్నారము వారిని సంప్రదించవలెను.

వై. లక్ష్మణసింగ్
అటవీ శాఖాధికారి
సామిలు డివిజన్ జన్నారము

పెండ్లికన్న ముందు



పెండ్లి తరువాతైనా మీకెట్టి కారణము వల్లనైనా స్త్రీ పురుష సంబంధములేని నపుంసకులు సంతానము పట్టినయెడల 40 సంవత్సరములు అనుభవమును పరిశోధనమును పొందిన డాక్టర్ చాహిద్ (Govt. Read.) గారిని సంప్రదించిన కొత్త యౌవనమును ప్రసాదించి మీ కెట్టి సంతోషము అనందము లేదు, ఔషధములతో పాటు విద్యుత్ యంత్రములతో కూడా చికిత్స జరుపబడును. చికిత్స విషయములు రహస్యముగా నుంచబడును. సంప్రదించు వేళలు ఉదయం 9-00 నుండి రాత్రి 9-00

కులీప్ మెడికల్ హాల్ (స్థాపితం. 1947)

మెహదీ బాహిరోడ్ హెచ్ఎంటి మార్కెట్ వద్ద
హైదరాబాద్. ఫోన్: 52237

KHAN & SONS

వేలం లేకుండా ఋణాలు

రు. 2,000 నుండి రు 8,000 వరకు

పరిశ్రమలకు అవసరాలకు వినియోగించుకోవలసినవి.

యిదాలు	నెలలు	వడ్డీ
160	50	8,000/-
120	50	6,000/-
80	50	4,000/-
40	50	2,000/-

సభ్యులకు వారు నెలవారీ వాయిదాలపై సంవత్సరానికి 6% వడ్డీ చెల్లించబడును

ముందుగాయిచ్చే అప్పులపై నెలకు 1% కొద్దిపాటి మినహాయింపు ఇవ్వబడును.

పర్సనల్. సెక్యూరిటీ అవసరం.

అవసరాన్ని పరిశీలిస్తారు

ప్రవేశానికి రేపే సాయంత్రం 7.00 గంటలవరకు

అలరు రోజు

ఉచిత ప్రాస్పెక్టసులకు ఉ: 9-00 నుండి రాత్రి 7-00 గంటల వరకు సంప్రదించ వచ్చును.

ఐడియల్ (ట్రేడర్) (పర్మిషన్ రజిస్టర్డు)

వాయ్‌బారీ వెనుక, కోఠి, హైదరాబాద్. ఫోన్: 36013

Khan & Sons

అవేదన్ నుంచి ఎపెప్‌ను తీసివేస్తే ఏమవుతుంది?

తల నొప్పి, రొంప, మరియు ఫ్లూ కోసం పని చేసే ఇతర పేటెంట్ల లాగే అది కూడా పని చేస్తుంది.

అవేదన్‌కు సాటిలేని ప్రత్యేకతను ఇచ్చేది ఎపెప్*—సురక్షితంగా, శీఘ్రంగా, మరియు నిశ్చయంగా తలనొప్పి, రొంప, ఫ్లూ నుండి నివారణ నిచ్చును.

అవేదన్®

ఒక రోజే అవేదన్ కొనండి.
ఎల్లప్పుడు అవేదన్‌ను మీ దగ్గర వుంచుకోండి.

2 టేబ్లెట్ల ఖరీదు 15 పైసలు మాత్రమే

Sarabhai Chemicals

* ఎస్.ఎపిటోల్ - పి.ఎమినోఫెనాన్